WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం 08 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 221
పేజీలు: 08 | వెల: రూ.2:00



## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

### హైదరాబాద్‌లో పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య

హైదరాబాద్,ఆగస్ట్7(సాక్ష్యం): హైదరాబాద్‌లో కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్‌గా పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ,

మిగతా 2 లో..



## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

### పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం ధర్మాసనం
### పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత

మిగతా 2 లో..



# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉ ఒదన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉ ఒదన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు.

మిగతా 2 లో..

## బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బీసీ బిల్లును బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం

మిగతా 2 లో..

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

- నామినేషన్లకు 21 చివరితేదీ.. 25న ఉపసంహారణ
- సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక

న్యూఢిల్లీ ,ఆగస్ట్7(సాక్ష్యం): సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉ పసంహారణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు.

మిగతా 3 లో..

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

- ఎన్డీయే పక్షాల భేటీలో చర్చ
- నిర్ణయం మోడీ, నడ్డాలకు అప్పగింత

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు

మిగతా 3 లో..

## నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో

మిగతా 2 లో..




# కుండపోత

- హైదరాబాద్‌లో వర్ష బీభత్సం
- భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం
- అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం

హైదరాబాద,ఆగస్ట్7(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మిగతా 2 లో..



## జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు?

### మరోమారు ఈసీ తీరుపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు.

మిగతా 2 లో..

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

### సీఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్సలర్



న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ- యూనివర్సిటీ ఛాన్సలర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ- యూనివర్సిటీ-

మిగతా 3 లో..

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

### సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ

హైదరాబాద్,ఆగస్ట్7(సాక్ష్యం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు.

మిగతా 3 లో..

# అందరి లెక్కలు సరిచేస్తాం

## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్

- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారు
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్7(సాక్ష్యం): రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉ ంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉ న్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు

మిగతా 3 లో..





## కొండెక్కిన బంగారం

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద

మిగతా 3 లో..

## చేసిన పనుల బిల్లుకు లంచం డిమాండ్

### ఏసీబీ దాడితో దొరికిపోయిన ఇరిగేషన్ ఇంజనీర్

మహబూబ్‌నగర్,ఆగస్ట్7(సాక్ష్యం): ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అవినీతి అధికారుల భరతం

మిగతా 2 లో..

# సంపాదకీయం

## స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్దతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మిరస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005–2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ–జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980–85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

## జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.



# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

మొదటిపేజీ తరువాయి..

కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉ ంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు– ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉ ందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి



మొదటిపేజీ తరువాయి..

రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉ ందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷సా చట్టం చేసిందని, ఇ÷సా చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు– చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు– తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు. ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, –టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

# కుండపోత

మొదటిపేజీ తరువాయి..

వచ్చే 2 రోజులపాటు– రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు– రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉ ండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉ ంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు– పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు– ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ–లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## చేసిన పనుల బిల్లుకు లంచం డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

పడుతున్న ఏబీసీ అధికారులు వివిధ పనులకు లంచాలు అడుగుతూ పట్టుబడుతున్న అధికారులపై ఏసిబి అధికారులు వాళ్ల గుండెల్లో రైతులు పట్టాల మాదిరి బెంబేలెత్తిస్తున్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని జోగులాంబ వాగులో రూ.4 లక్షల రూపాయలు చేసిన పనులకు కాంట్రాక్టర్ నుంచి ఇరిగేషన్ డిఈ రూ.12 వేలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ రూ.11 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు.చేసిన పనులలో నష్టం వచ్చిందని కాంట్రాక్టర్ సంబంధిత డిఈ శ్రీకాంత్ నాయుడుకి వేడుకున్న ససేమిరా అనడంతో రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో చేసేదేమి లేక రూ.11 వేలకు ఒప్పందం చేసుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం ఏసీబీ అధికారులు ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడుకి కాంట్రాక్టర్ రూ.11 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టు–కున్నారు. పట్టు–బడిన ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడును అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

మొదటిపేజీ తరువాయి..

భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు– అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు– ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉ న్నట్లు– సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు– ఆ వర్గాలు వెల్లడించాయి.




## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు-ంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతటా యుఎస్-ఇండియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. భారత్, అమెరికా మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపర్చడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉ న్నానన్నారు. హైదరాబాద్‌ను గొప్ప ప్రాంతంగా అభివర్ణించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ స్థానంలో లారా విలియమ్స్ వచ్చారు. ఆమె గతంలో యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్‌కు డిప్యూటీ- చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పనిచేశారు. వాషింగ్టన్‌లోని దౌత్యవేత్తలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాయబార కార్యాలయాలను అనుసంధానించే సమాచార సాంకేతిక వేదికల సూట్‌ను నిర్వహించారు. తన కెరీర్ మొత్తంలో సున్నితమైన డేటాను భద్రపరచడం, ప్రజా దౌత్యాన్ని విస్తృతం చేయడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి విధులు చేపట్టారు. నికోసియా, అల్జీర్స్, రోమ్, మెక్సికో నగరాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలలో విధులు నిర్వర్తించారు. వాషింగ్టన్, డి.సి.లోని విదేశాంగ శాఖ ప్రధాన కార్యాలయంలో సైతం డిఎ÷-లొమాటిక్ టెక్నాలజీ బ్యూరో, సెక్రటరీ ఆపరేషన్స్ సెంటర్, రిక్రూట్‌మెంట్ ఆఫీస్, ఫారిన్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్ స్కూల్ ఆఫ్ అ÷-లపైడ్ ఇన్ఫర్మేషన్ -టె-క్నాలజీ, సైబర్‌స్పేస్, డిజిటల్ పాలసీ బ్యూరో, సెంటర్ ఫర్ అనలిటిక్స్ వంటి పదవులతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు.

# అందరి లెక్కలు సరిచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే ఢిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెళ్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-క్వై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.




జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్ల విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ

## కొండెక్కిన బంగారం

మొదటిపేజీ తరువాయి..

రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి ఢిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్‌పై అదనంగా అమెరికా 25 శాతం సుంకం విధించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విషయంలో అనిశ్చితి నెలకొందని పేర్కొన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని పేర్కొన్నారు.



## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

మొదటిపేజీ తరువాయి..

ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహాన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ- యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.




**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ M/s. రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, పటాన్చెరు బ్రాంచ్ హైదరాబాద్ వారు **పోతరాజు వీరమణి భర్త లేట్ పోతరాజు** కృష్ణకి గృహ రుణం అందించాలను కుంటున్నారు. సంగారెడ్డి జిల్లా, కంది మండలం, కౌలంపేట గ్రామంలో ఓపెన్ ప్లాట్ నం.1, సర్వే నం. 158/A లో 95.85 చ.మీటర్లకు సమానమైన విస్తీర్ణం 114.66 చదరపు గజాల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్. రిజిస్టర్. సేల్ డీడ్ నం. 138/2001, తేదీ: 11.01.2001, రిజిస్ట్రేషన్ SRO, సంగారెడ్డి (R.O.) సంబంధించినవి రికవరీకి వీలు లేకుండా పోయిందని మరియు P.S. పటాన్‌చెరు Vide. Applic. No. 1520 3107251538067595 dt. 31.07.2025. వద్ద ఫిర్యాదు చేశారు. పోగొట్టుకున్న ఒరిజినల్ సేల్ డీడ్ ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి పైన పేర్కొన్న దరఖాస్తుదారునికి లేదా కింద సంతకం దారుకు అందజేయవచ్చు.
పైన పేర్కొన్న ఆస్తిపై ఎవరైనా వ్యక్తి, బ్యాంకులు, ప్రభుత్వ/ప్రైవేట్, ఏదైనా ఆర్థిక సంస్థలు లేదా ప్రభుత్వ లేదా దాని ఏజెన్సీలు మొదలైనవి తనఖా, కొనుగోలుదారు లేదా ఒప్పందదారు, లీన్ హోల్డర్ మొదలైన వారిగా హక్కులు, తనఖాలు, ఇంట్రెస్ట్, తాత్కాలిక హక్కులు, అమ్మకాలు, ఒప్పందం, కోర్టు కేసులు, వ్యాజ్యాలు మొదలైనవి కలిగి ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజుల వ్యవధిలోపు అన్ని ఒరిజినల్ సంబంధిత పత్రాలతో దిగువ సంతకం చేసిన వ్యక్తిని సంప్రదించవచ్చు, లేకుంటే నా క్లయింట్ చట్టం ప్రకారం ముందుకు సాగుతారు మరియు రుణం మంజూరు చేయబడుతుంది. గడువు తేదీ తర్వాత లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోరు.
తేదీ :07.08.2025,
స్థలం : కూకట్‌పల్లి, హైదరాబాద్

By(ఆర్. వెంకటేశ్వర్ రావు)
అడ్వకేట్
హెచ్.నం.5-3-29, రామాలయం గుడి సమీపంలో
కూకట్‌పల్లి (గ్రా), హైదరాబాద్-72.
సెల్ నం.: 8519985749, 9391093566


## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

## ప్రధాని మోడీతో కమలహాసన్ భేటీ

న్యూఢిల్లీ,ఆగస్ట్7(సాక్ష్యం): ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన నటుడు కమలహాసన్ ప్రధాని నరేంద్ర మోదీని గురువారం కలిశారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. సమావేశంలోని ముఖ్యాంశాలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తమిళనాడు ప్రజల ప్రతినిధిగా, కళాకారుడిగా ప్రధానికి కొన్ని అంశాలపై విజ్ఞప్తి చేశా. ప్రధానంగా.. కీళడి గురించి చర్చించా. తమిళ నాగరికత, తమిళ భాషను ప్రపంచవ్యాప్తం చేయడంలో ప్రధాని మద్దతు కోరానని తెలిపారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.


**IndusInd Bank ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
# 1-10-72, 3వ అంతస్తు, అశోక్ జనార్ధన ఛాంబర్స్, బేగంపేట్, హైదరాబాద్-500016, ఫోన్: (040) 40916229

**సెక్యూర్డ్ ఆస్తుల ఇ-వేలం అమ్మకానికి పబ్లిక్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) కింద స్థిరాస్తుల అమ్మకం (ఇకపై చట్టంగా సూచిస్తారు).**
ఇందుమూలముగా సాధరణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న బకాయిలు మరియు వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు, మొ॥ రాబుట్టుకునేందుకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన ఆస్తిని చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మడం జరుగుతుంది.
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ నం. 8 & 9 (ఇకపై నియమాలుగా సూచిస్తారు) క్రింద దిగువ వివరించిన ఆస్తిని, దిగువ బకాయిల రికవరీ కోసం **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** పై విక్రయించడం జరుగుతుంది.

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు | శ్రీమతి మామిడి లక్ష్మీ వెంకట నాగ దమయంతి |
| సహ-రుణగ్రహీతలు/ హామీదారులు | 1.శ్రీ మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా, 2.శ్రీ మురళీ మోహన్ శ్రీనివాస్ |
| 13(2) నోటీసుల ప్రకారం చెల్లించాల్సిన బకాయి మొత్తం | రూ.2,09,14,340.00/- (రూపాయలు రెండు కోట్ల తొమ్మిది లక్షల పద్నాలుగు వేల మూడు వందల నలభై మాత్రమే) 01.04.2024 నుండి చెల్లింపు తేదీ వరకు మరియు ఇతర ఖర్చులు, వ్యయాలు వరకు డాక్యుమెంట్ రేటు వద్ద మరింత వడ్డీతో సహా. Loan Ac. No. 542000008414 |
| 31-07-2025 నాటికి చెల్లించాల్సిన మొత్తం బకాయి | రూ. 2,35,50,061/- (రూపాయలు రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల యాభై వేల అరవై ఒకటి మాత్రమే) |
| స్వాధీనం యొక్క స్వభావం | స్వాధీనం |
| ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రిజర్వ్ ధరలో 10%) | "ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్" RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ Account No. 00043564604005, IFSC: INDB0000004 |
| బిడ్ ఇంక్రిమెంట్ | రూ.50,000/ (రూపాయలు యాభై వేలు మాత్రమే) |
| వేలం విధానం | ఇ-వేలం |
| స్థిరాస్తుల వివరణ: | శ్రీ మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా, తండ్రి మామిడి పిచ్చయ్య (సేల్ డీడ్ నం. 6494 ఆఫ్ 2014 తేదీ: 15-10-2014) పేరుపై విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, సబ్ రిజిస్ట్రార్, ఇబ్రహీంపట్నం గ్రామం మరియు పంచాయతీ, ఇబ్రహీంపట్నం, ఆర్.ఎస్.నం. 130/1, ఎక. 0.50 సెంట్ల విస్తీర్ణంలో మార్చబడిన భూమి ఉన్న ఆ మొత్తం భాగం. తూర్పు: ముప్పా రాఘవయ్య మరియు ఇతరుల భూమి, దక్షిణం: పుట్ల మేరీ సరస్వతి భూమి, పశ్చిమం: సర్కార్ డొంకా రోడ్, ఉత్తరం: పోలాని యోగ్య భారతి భూమి |
| రిజర్వ్ ధర | రూ. 2,54,04,192/- (రూపాయలు రెండు కోట్ల యాభై నాలుగు లక్షల నాలుగు వేల నూట తొంభై రెండు మాత్రమే) |
| ఇఎండి | రూ. 25,40,419/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల నలభై వేల నాలుగు వందల పంతొమ్మిది మాత్రమే) |
| వేలం తేదీ & సమయం : | 28/08/2025 మధ్యాహ్నం 02:00 నుండి 03:00 వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో (అంటే అమ్మకపు నోటీసులో పేర్కొన్న సమయం లేదా ఏదైనా బిడ్డర్ చివరిగా వేసిన బిడ్ నుండి 5 నిమిషాల వరకు, ఏది తరువాత అయితే అది.) |
| ఆస్తుల తనిఖీ తేదీ | **20/08/2025** ఉ. 11:00 నుండి మ.01:00 వరకు, శ్రీమతి జి.వి.ఎల్. ప్రసన్న, మొబైల్ నంబర్ 9030929327, Godavarthi.Prasanna@indusind.com మరియు శ్రీ రవీందర్ జాతోతు మొబైల్ నంబర్:8688709890, ravindar.jatothu@indusind.com మరియు కాంటాక్ట్ వ్యక్తి శ్రీ షేక్ ఫరూఖ్ బాషా మొబైల్ నంబర్ 9700898077 shaikfarooq.basha@indusind.com |
| బిడ్ల సమర్పణ తేదీ (ఇ-వేలం) | **26/08/2025** సాయంత్రం 04:00 గంటల వరకు |
| బ్యాంకుకు తెలిసిన ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ వివరాలు | **బ్యాంకుకు తెలిసినంతవరకు ఏమీ లేవు** |
| ఆస్తిపై సమర్పించబడిన ఏవైనా క్లెయిమ్‌లు మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవైనా ఇతర బకాయిలు మరియు విలువ | **బ్యాంకు వద్ద సమాచారం లేదు** |

ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారులకు ముప్పై రోజుల (30) నోటీసు కూడా.
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి E-వేలంలో పాల్గొనడానికి బిడ్‌లను సమర్పించే ముందు సంబంధిత ఆస్తి యొక్క E-వేలం/అమ్మకం మరియు ఇతర వివరాలకు సంబంధించి సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అంటే https://www.indusindbank.comలో అందించిన లింక్‌ను చూడండి. బిడ్డర్లు https://www.bankeauctions.com వెబ్‌సైట్‌ను కూడా సందర్శించవచ్చు లేదా సేవా ప్రదాతను సంప్రదించవచ్చు.
ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 07-08-2025
సం/- అధీకృత అధికారి
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లి.



**బహిరంగ ప్రకటన**
[ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ కోడ్, 2016 ("IBC") లోని సెక్షన్ 102 కింద]
శ్రీ కె. విజయ కుమార్ యొక్క క్రెడిటర్స్ దృష్టికి

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ - II**, వద్ద పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (రిజల్యూషన్ ప్రొఫెషనల్ ద్వారా దాఖలు చేయబడింది) దాఖలు చేసిన CP(IB) నెం.12/95/HDB/2022 మరియు IA(IBC) 1589/2024 లో CP(IB) నెం.12/95/HDB/2022 u/s 95 of IBC ప్రకారం, కార్పొరేట్ రుణగ్రహీత అయిన **M/s KVK నీలాచల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్‌కు** కు వర్తించిన వ్యక్తిగత హామీ(ల) కోసం వ్యక్తిగత హామీదారునికి సంబంధించి IBC యొక్క u/s 100 తేదీ **05.08.2025** నాటి ఆర్డర్ ప్రకారం శ్రీ కె. విజయ కుమార్ యొక్క దివాలా పరిష్కార ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది.
దీని ప్రకారం, **శ్రీ కె. విజయ కుమార్** యొక్క రుణదాతలు తమ క్లెయిమ్‌లను రుజువుతో సూచించిన ఫారమ్-బిలో **29-08-2025**న లేదా అంతకు ముందు చిరునామా, ఫ్లాట్ నం.406 & 407, 4వ అంతస్తు, MGR ఎస్టేట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, ఇండియాలోని రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు లేదా **mahadev.pcs@gmail.com** ఇమెయిల్ ద్వారా సమర్పించవచ్చు.
రుణదాతలు తమ క్లెయిమ్‌ల వివరాలను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా, లేదా వ్యక్తిగతంగా, లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా, లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా లేదా కొరియర్ ద్వారా సమర్పించవచ్చు.

**వ్యక్తిగత హామీదారు శ్రీ కె. విజయ కుమార్ వివరాలు**

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారు పేరు | కె. విజయ కుమార్ |
| 2. | వ్యక్తిగత హామీదారు చిరునామా | ప్లాట్ నం. 843, రోడ్ నం. 43, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500082 |
| 3 | ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేదీ | 05-08-2025 |
| 4. | దివాలా పరిష్కార ప్రక్రియ ముగింపు అంచనా తేదీ | 31-01-2026 |
| 5. | క్లెయిమ్‌లు సమర్పించేందుకు చివరి తేదీ | 29-08-2025 |
| | **రిజల్యూషన్ ప్రొఫెషనల్ వివరాలు** | |
| 6. | రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నంబర్ | శ్రీ మహదేవ్ తిరునగరి IBBI/IPA-002/IP-N00320/2017-2018/10925 AFA Valid Till: 31.12.2025 |
| 7. | బోర్డులో నమోదు చేయబడినట్లుగా రిజల్యూషన్ ప్రొఫెషనల్ చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి | ఫ్లాట్ నం: 406 & 407, 4వ అంతస్తు, ఎంజిఆర్ ఎస్టేట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ-500082 ఇ-మెయిల్: mahadev.pcs@gmail.com |
| 8. | రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో కరస్పాండెన్స్ కోసం ఉపయోగించాల్సిన చిరునామా మరియు ఈ-మెయిల్ ఐడి | ఫ్లాట్ నం: 406 & 407, 4వ అంతస్తు, ఎంజిఆర్ ఎస్టేట్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ-500082 ఇ-మెయిల్: pirp.kvknilachal@gmail.com |

తప్పుడు లేదా తప్పుదారి పట్టించే క్లెయిమ్‌లను సమర్పించడం వల్ల ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్‌రప్టీ కోడ్ 2016 లేదా వర్తించే ఏవైనా ఇతర చట్టాల నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయి.
మహదేవ్ తిరునగరి
తేదీ: 07-08-2025
Reg.No. IBBI/IPA-002/IP-N00320/2017-2018/10925
ప్రదేశం: హైదరాబాద్
రిజల్యూషన్ ప్రొఫెషనల్



**Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
నం.12-13-416/1, 3వ అంతస్తు, మణి మాన్షన్ తార్నాక స్ట్రీట్ నం.01, హైదరాబాద్-500017 టెలి: 040-27005553
web: www.canfinhomes.com CIN No : L85110KA1987PLC008699 e-mail: taranaka@canfinhomes.com Ph : 7625079156

**అనుబంధం-IV-A స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 9(1)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**
ఇందుమూలముగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా బిజ్జల సాయి కిరణ్ (రుణగ్రహీత), శ్రీమతి బిజ్జల విజయ (సహ రుణగ్రహీత) మరియు శ్రీ గురుకుల రోహిత్ (హామీదారు) నుండి కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన **రూ. 23,30,000/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ముప్పై వేలు మాత్రమే) 07-08-2025** నాటికి, అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలను రాబట్టుకొనేందుకు **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తార్నాక** బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితే ఉందో అది"** ప్రకారం **26-08-2025**న ఇ-వేలం నిర్వహించబడుతుంది. రిజర్వ్ ధర **రూ.21,50,000/- (రూపాయలు ఇరవై ఒక లక్షల యాభై వేలు మాత్రమే)** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ **రూ. 2,15,000/- (రూపాయలు రెండు లక్షల పదిహేను వేలు మాత్రమే).**

**తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క షెడ్యూల్**
తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, సైదాబాద్, భానునగర్‌లోని ఫ్లాట్ నం. 104, మున్సిపల్ నం. 17-1-382/బి/12/104, అభిష్ఞు రెసిడెన్సీలోని మొదటి అంతస్తులో 680 చదరపు అడుగులు, కామన్ ఏరియా మరియు టూ వీలర్ పార్కింగ్ ప్లేస్‌తో కలిపి, మున్సిపల్ నం. 17-1-382/బి/12 ( ప్లాట్ నం. 12, సర్వే నం 115 యొక్క పార్ట్) మొత్తం విస్తీర్ణం 275.01 చదరపు మీటర్లకు సమానమైన 329 చ.గజాలలో 13.37 చదరపు మీటర్లకు సమానమైన 16 చదరపు గజాల విభవింపబడని వాటా యొక్క యావత్తు.

**ఫ్లాట్ నం. 104 యొక్క సరిహద్దులు**
ఉత్తరం: ఓపెన్ టు స్కై
దక్షిణం: కారిడార్
తూర్పు: ఓపెన్ టు స్కై
పడమర: ఫ్లాట్ నం. 103

**ల్యాండ్ యొక్క సరిహద్దులు**
ప్లాట్ నం. 16 & 17
సాగర్ రోడ్ 150 ఫీట్ వైడ్
ప్లాట్ నం. 13
ప్లాట్ నం. 11

ఎన్‌కంబ్రెన్స్: ఏమీ లేవు
అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ https://www.canfinhomes.com/SearchAuction.aspxలో అందించబడ్డాయి. ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: www.bankeauctionwizard.com
తేదీ: 27-08-2025
ప్రదేశం: తార్నాక
సం/- అధీకృత అధికారి,
కెన్ ఫిన్ హోమ్స్ లి.

## విశ్రాంత వెటర్నరీ ఆఫీసర్స్ రెండవ సంవత్సరపు జనరల్ బాడీ మీటింగ్

హైదరాబాద్(సాక్ష్యం):

తెలంగాణ విశ్రాంత వెటర్నరీ ఆఫీసర్స్ యొక్క రెండవ సంవత్సరపు జనరల్ బాడీ మీటింగ్ వెటర్నరీ కాలేజీలో శుక్రవారం నాడు జరిగింది మొదటగా అధ్యక్షులు డాక్టర్ అనంతరం గారు స్వాగతం పలికారు





తదుపరి గత సంవత్సరం జరిగిపోయిన సభ్యుల ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. డాక్టర్ దుర్గయ్య గారు పోయిన సంవత్సరం జరిగిన వివిధ కార్యక్రమాలను విపులంగా వివరించారు ట్రెజరర్ డాక్టర్ రెడ్డి సంవత్సరపు ఎకౌంట్స్ వివరణ ఇచ్చారు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు డాక్టర్ విజయ రామ రావు గారిని జీవిత కాలపు సేవలను గుర్తింపుగా సన్మానం చేశారు ఈ సమావేశానికి డాక్టర్ జ్ఞాన ప్రకాష్ వైస్ ఛాన్సర్ పశువైద్య విశ్వవిద్యాలయం మరియు డాక్టర్ మాధురి పశు వైద్య కళాశాల డీన్ హాజరై సభ్యునిదేశించి ప్రసంగించారు ఈ జనరల్ బాడీ మీటింగ్ లో కొన్ని తీర్మానాలను కూడా చేశారు ఆరుగురు సభ్యులను విశిష్ట సేవలు అందించినందుకు గాను వైస్ ఛాన్సర్ సన్మానించారు డాక్టర్ దుర్గయ్య గారి వందన సమర్పణ తో సమావేశం ముగిసింది.

## ఎప్పటికప్పుడుప్రజల సమస్యలు పరిష్కారం

**- మాట ఇచ్చిండు వెంటనే సమస్యను పరిష్కరించుండు**
**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్)

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పలుమార్లు సమస్యలను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెడ్డి కాలనీలోని కోదండ రామాలయం దగ్గర



ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేపించాలంటూ గత పాలకులకు తెలిపినప్పటికీ, అటువైపు వచ్చిన అధికారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుండటం తో స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి చొరవతో ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి దగ్గరికి వెళ్లి సమస్యను తెలుపగా నేను కొత్త ట్రాన్స్ఫార్మర్ని ఫీడ్ చేపిస్తాను అని మాట ఇచ్చాడు. అన్నట్టుగా గురువారం కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఆలయ కమిటీకి ఇచ్చిన మాట ప్రకారం యుద్ధ ప్రాతిపదికన ఫిట్ చేపించారు. మాట ఇచ్చాడంటే ఎమ్మెల్యే ఆ పని అయ్యేంతవరకు వదిలిపెట్టడని, సమస్య ఏదైనా తనకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తాడని రుజువైంది. వార్డు ప్రజల సౌకర్యార్థం మన ఎమ్మెల్యే ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వెంటనే తీరుస్తున్నటువంటి బత్తుల లక్ష్మారెడ్డి కి వార్డు ప్రజలు, ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ రవీందర్ రెడ్డి లైన్మెన్ చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకటరెడ్డి ఓరుగంటి శివ వాస శంకర్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్

కోదాడ ఆగస్టు 7 (సాక్ష్యం)

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెంట్ అండ్ డెవలప్మెంట్ పై మూడు రోజులపాటు కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించడమైనదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ట్రైనర్ మిస్టర్ అశోక్ మూడు రోజులపాటు విద్యార్థులకి దీనిపై అవగాహన కల్పించడం జరిగింది. ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ నేర్చుకోవడం ద్వారా సాఫ్ట్వేర్ రంగంలో అనేక ఉపాధి అవకాశాలను పొందవచ్చని విద్యార్థులకు వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు మరియు విభాగాధిపతురాలు స్రవంతి అజాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు





# రక్షా బంధన్- శక్తికి ప్రతీక: గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్

శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున మనం రక్షా బంధన్ పండుగను జరుపుకుంటాము.
ఈ పండుగ రక్షణ ఇచ్చే బంధాన్ని సూచిస్తుంది. నేడు ఈ పండుగ సోదరుడు మరియు సోదరిమణుల మధ్య సంబంధానికి మాత్రమే పరిమితమైపోయింది, కానీ పూర్వ కాలంలో అలా కాదు.

రక్షాసూత్రాన్ని ఎవరు అయినా ఎవరికైనా కట్టవచ్చు ం భార్య, కుమారుడు లేదా తల్లి కూడా రక్షణ భావంతో దాన్ని కట్టేవారు. పురాతన ఋషులు కూడా తమ ఆశీర్వాదం కోసం వచ్చినవారికి రక్షాసూత్రం కట్టేవారు, మరియు తాము దానిని ధరించి చెడు శక్తుల నుండి రక్షణ పొందేవారు. ఈ రోజుల్లో సోదరి తన సోదరుని క్షేమం మరియు రక్షణ కోసం రాఖీ కడుతుంది.

మనం తరచుగా పురుషులే శక్తివంతులని, స్త్రీలు బలహీనులు, అశక్తులు అన్న అభిప్రాయం ఏర్పరుచుకున్నాం. ఈ అపోహను చెరిపేయడం అవసరం. మనం జాగ్రత్తగా పరిశీలిస్తే, స్త్రీలు స్వయంగా శక్తి స్వరూపమే అన్నది స్పష్టంగా తెలుస్తుంది. వారు కూడా రక్షణ చేయగలరు.

శారీరక బలం మాత్రమే రక్షణ ఇవ్వదు ం స్త్రీల ఆత్మబలం, సంకల్పం, భావోద్వేగాల లోతు మరియు వివేకంతో రక్షణ చేయగలరు.



భావాలు ఆలోచనలకంటే సూక్ష్మంగా, శక్తివంతంగా ఉంటాయి. సూక్ష్మ స్థాయిలో చూస్తే, అణువులో అపార శక్తి ఉంటుంది. సూక్ష్మతే శక్తి.

ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తి ం ఈ మూడు శక్తులూ దేవీ స్వరూపాలే. ధనానికి ం లక్ష్మీదేవి, విద్యకు ం సరస్వతీదేవి, శక్తికి ం దుర్గాదేవి ప్రతీకలు.

తమిళంలో ఒక సామెత ఉంది ం "శక్తి లేకపోతే శివుడు శవమవుతాడు!" శివుని అస్తిత్వం శక్తితోనే.

భారతదేశంలో ప్రాచీన కాలం నుండి స్త్రీలకు గౌరవం మరియు శక్తికి సరైన స్థానం ఇచ్చారు. భారతీయ సంస్కృతిలో ఆమెను ఎప్పుడూ బలహీనురాలిగా చూడలేదు.

దృఢ సంకల్పం మరియు పవిత్ర భావనతో స్త్రీలు తమ సోదరులను, సోదరీమణులను, పెద్దలను మరియు సమాజాన్ని రక్షిస్తారు. రక్షాబంధన్ రోజున వారు రాఖీ కడతారు ం ఆశీర్వాదం మాత్రమే కాదు, రక్షణ హామీ కూడా ఇస్తారు.
ఈ బంధం రక్షణ మరియు విశ్వాసానికి ప్రతీకగా మారుతుంది.

స్త్రీలు తమను బలహీనులుగా భావించకూడదు ం వారిలో దివ్యశక్తి ఉంది. వారు తమను మాత్రమే కాదు, ఇతరులను కూడా రక్షించగల సామర్థ్యం కలిగి ఉన్నారు.

ఒక తాడు మిమ్మల్ని రక్షించగలదు, లేదా బంధించగలదు. అలాగే, చిన్న మనస్సు-ఇది ప్రపంచ విషయాల్లోనే మునిగిపోయి ఉంటె మిమ్మల్ని బంధించగలదు.
కానీ మీ బంధం జ్ఞానంతో, గురువుతో, సత్యంతో మరియు మీ ఆత్మస్వరూపంతో ఉంటే, అదే బంధం విముక్తికి మార్గం అవుతుంది.

ఈరోజుల్లో కుటుంబాల్లో, సమాజంలో విభేదాలు, ఉద్వేగాలు, అసమ్మతులు ఎక్కువగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భయం మరియు అసురక్షిత భావనలు పెరుగుతున్నాయి. కుటుంబ సభ్యులే ఒకరినొకరు చూసి భయపడితే, అక్కడ శాంతి ఎలా ఉంటుంది?

సమాజం భయంతో, అవిశ్వాసంతో బాధపడితే, సామరస్యత మరియు ఆనందమైన జీవితం అరుదైపోతుంది.

అందుకే మన సంబంధాలలో మళ్లీ సన్నిహితత్వం మరియు నిబద్ధత తీసుకురావాలి.
"నేను నీతో ఉన్నాను" అనే భావనను పునరుద్ధరించగలిగితే, కుటుంబం మరియు సమాజం రెండూ శక్తివంతంగా మారతాయి.
రక్షాబంధన్ యొక్క అసలైన సందేశం ఇదే ం
అవిశ్వాసాన్ని, దూరాన్ని తొలగించి, విశ్వాసపు దారాన్ని కట్టడం.

- సాక్ష్యం న్యూస్, హైదరాబాద్



# రాజకీయ నాయకులకు బీసీలపైన ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చింది

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్**

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్)

తెలంగాణలో అన్ని పార్టీల రాజకీయ నాయకులకు బీసీలను పై ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొచ్చిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చేతిలో ముఖ్యమైన మూడు మంత్రి పదవులు ఉన్నాయి ఆ మూడు కూడా బీసీ లకే ఇవ్వవచ్చు మిగిలి ఉన్న కార్పొరేషన్ చైర్మన్ పదవులన్నీ బీసీలకు ఇవ్వవచ్చు ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయవచ్చు అలాగే బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు బీసీల చిన్నచూపు ఏ ఒక్కరికి మంత్రి పదవిలో కానీ ఉద్యోగ అవకాశాల్లో కానీ రిజర్వేషన్ కల్పించకపోగా స్థానిక సంస్థల్లో 27 శాతానికి కుదించిన సంగతి మర్చిపోయారా గత 15 ఏళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి బీసీ ప్రధానమంత్రి అని చెప్పుకొని మోడీ గారు బీసీ బిల్లును ఆమోదించకున్న అసెంబ్లీలో బీసీ బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిన బిజెపి నాయకులు కేంద్రం బిసి రిజర్వేషన్ ఆమోదింప చేయకుండా ఈడబ్ల్యూఎస్ బిల్లును వ్యతిరేకించని తెలంగాణ బిజెపి నాయకులు ఈ డబ్ల్యూ ఎస్ లో కూడా మైనార్టీలు ఉన్న సంగతి మర్చిపోయారా గల్లీలో అలాగే ఢిల్లీలపై ఉత్తుత్త ధర్నాలు బీసీలను మోసగించే ధర్నాలు ఎందుకండి అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉ




ద్యోగులకు 42 శాతం ప్రమోషన్లు ఇవ్వండి మీరు ఇవ్వగలిగిన రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చినప్పుడే బీసీలు కాంగ్రెస్ పార్టీని నమ్ముతారు మరియు %జుబొ% రిజర్వేషన్లలో కూడా ముస్లిం ఉన్న సంగతులు బిజెపి నాయకులకు తెలియకపోవడం విచారకరం అప్పుడు అడ్డు చెప్పని బిజెపి పార్టీ నాయకులు బీసీలకు 42 శాతం ఇవ్వడాన్ని కేంద్రం చేత ఒప్పిస్తే బిజెపిని నమ్ముతారు అలాగే టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీలను నియమించి బీసీ బిల్లుపై రాష్ట్ర కేంద్రం ప్రభుత్వాలపై కొట్లాడితే టిఆర్ఎస్ పార్టీని నమ్ముతారు అన్నారు అంతేగాని ఉత్తుత్తి ధర్నాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో బీసీలను మోసం చేసే నాయకులకు చరమగీతం రోజు దగ్గర పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిపట్ల వినోద్ కుమార్ బీసీ సంఘం నాయకులు చింతపండు ఎల్లయ్య కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చట్టాలపై అవగాహన అవసరం: భూమి సునీల్ కుమార్

కోదాడ ఆగస్టు 7 (సాక్ష్యం)

తెలంగాణ వ్యవసాయ , రైతు కమిషన్




సభ్యుడు, భూ చట్టాల నిపుణుడు భూమి సునీల్ కుమార్ కోదాడమండల పరిధిలోని అల్వాలపురం రైతు వేదికలో, పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో గురువారం సాగు న్యాయ యాత్ర సమావేశాన్ని రైతులతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భూమి సునీల్ మాట్లాడుతూ, దళారీ వ్యవస్థ పూర్తిగా నిర్మూలించబడినప్పుడే నిజమైన సాగు న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, నాణ్యతలేని విత్తనాలు, ఎరువుల మోసాలు, మార్కెట్లో అన్యాయం, పంటల బీమా వంటి కీలక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో పలు దేశాల్లో భూ చట్టాలను సమర్థంగా వినియోగిస్తూ రైతులు లబ్ధి పొందుతున్నారని, అలాంటి అవగాహన మన రైతులకూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో



200కుపైగా భూ చట్టాలు ఉన్నాయనీ, అవన్నీ రైతులకు ఉపయోగపడేలా అవగాహన కల్పించడమే ఈ యాత్ర లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులకు ప్రతి ఒక్కరు తలా పదిమందికి ఈ విషయాలను తెలియజేయాలన్నపిలుపునిచ్చారు. ఇది దేశంలోనే తొలిసారిగా సాగు చట్టాలపై రైతులలో లోతైన అవగాహన కల్పించేందుకు చేపట్టిన అధ్యయన యాత్రగా గుర్తించారు. అంతేకాకుండా, వినూత్న పంటల వైపు దృష్టి సారించాలని, అధికంగా ఎరువుల వాడకం వల్ల ప్రజలు అనారోగ్యానికి లోనవుతున్నారని హెచ్చరించారు. రైతులు సభలో పలు సమస్యలను తెరపైకి తెచ్చారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజీద్ అలీ, హరి వెంకట ప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి,ఏవో రజిని, , గుడిబండ ప్యాక్స్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రవరం ప్యాక్స్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు,జీవన్ అభిలాష్ ,మల్లేష్, ప్రవీణ్, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

**లోక్‌సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఆగస్టు 7(సాక్ష్యం న్యూస్ ) :

తెలంగాణ చిన్న, సూక్ష్మ మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధిపై కేంద్రం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో ప్రశ్నించారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లజే వివిధ పథకాల ద్వారా తెలంగాణ ఎంఎస్ఎంఈలకు అందుతున్న మద్దతును వివరించారు. ఎస్సి, ఎస్టి వర్గాలకు చెందిన చిన్న పరిశ్రమలు యంత్రాలు కొనుగోలు చేసేందుకు గరిష్టంగా రూ.25 లక్షల వరకు 40 శాతం సబ్సిడీ అందేలా ఎన్ ఎస్ ఎస్ హెచ్ పథకం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టుకునే వారికి 25%-%35 శాతం సబ్సిడీ, పట్టణాల్లో 15%-%25 శాతం సబ్సిడీ అందేలా పీఎంఈజీపీ పథకం ఉంది. ఎస్సి, ఎస్టి, మహిళలకు మరింత ప్రయోజనం ఉందని తెలిపారు. హస్తకళల ఉత్పత్తులు చేసే వారికి విదేశీ ప్రదర్శనల్లో పాల్గొనడానికి సహాయం, రిజిస్ట్రేషన్, సర్టిఫికేషన్ ఖర్చులను భరిస్తున్న ఐసీపథకం ఉందని పేర్కొన్నారు. జాతీయ హస్తకళల అభివృద్ధి పథకం (ఎన్ హెచ్ డీపి) ద్వారా తెలంగాణ కళాకారుల ఉత్పత్తులకు అంతర్జాతీయ ప్రమోషన్ లభిస్తోందని వివరించారు. అంతేకాకుండా డిజిటల్ మార్కెటింగ్ కోసం టీమ్ , పీఎంఎస్ ,ఎంఎస్ఎంఈ , గ్లోబల్ మార్ట్ , వంటి పథకాల ద్వారా ఎంఎస్ఎంఈ లు ఓఎన్ డిసి , ఈఖాండ్ఇండియా.కామ్ వంటి ఈ-కామర్స్ సైట్లపై ఉత్పత్తులు అమ్మే అవకాశం కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరింత చొరవ చూపి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



## తెలంగాణ ఉద్యమకారుల మహాపాదయాత్రను విజయవంతం చేయండి

**ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజనీకాంత్**

నర్సంపేట ఆగస్టు 7(సాక్ష్యం న్యూస్ ) :

హన్మకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుండి ఈ నెల 11న ప్రారంభమయ్యే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జీ నందగిరి రజినీకాంత్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ మహాపాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సకల జనులు, నిస్వార్థంగా . త్యాగనిరతితో, ఆరు దశాబ్దాల పాటు చేసిన పోరాట ఫలితంగా, బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్ర%శీ% ఏర్పడిందన్నారు. దాదాపు ఆరు దశాబ్దాల పాటు సాగిన తొలి మ లి ఉద్యమాలలో అనేకమంది బలిదానాలకు పాల్పడ్డారు. ప్రాణాలను సైతం కోల్పోయరన్నారు. సుమారు1300 మంది బలిదానాలకు పాల్పడ్డారన్నారు. ఇంత ఘనమైన చరిత్రను గత పది సంవత్సరాల కాలంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉద్యమకారులను విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడినప్పటికి అనాడు ఉద్యమకారులను పట్టించుకోకపోవడంతో ఆర్థికంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింప చేస్తామని, సంక్షేమానికి తోడ్పడుతామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం హామీ తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో మానసిక స్థైర్యాన్ని ఆనందాన్ని కల్పించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంన్నర కాలం గడుస్తున్న ఇప్పటివరకు హామీలను నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.



సాక్ష్యం



## మిర్యాలగూడ పట్టణంలో సాండ్ బజార్ ప్రారంభోత్సవం

### -తక్కువ(1250/-)ధరకే ఇసుక విక్రయం

మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్ )
నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సాండ్ బజార్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా స్థానిక శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి పట్టణ



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి వీరందరు కలిసి ప్రారంభించారు. మైనింగ్ శాఖ పర్యవేక్షణలో ఈ సాండ్ బజార్ మొదలుపెట్టారు ఒక టన్ను 1250/- రూపాయలు ఇది తక్కువ ధరకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారు లకు మరియు పట్టణ పప్రజలందరికి ఇసుక అందుబాటులోకి తెచింది మిర్యాలగూడ పట్టణం చింతపల్లి బైపాస్ దగ్గర ఈ సాండ్ బజార్ ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. త్వరలో సిమెంట్ మరియు ఇటుకలు కూడా తక్కువ ధరకే వచ్చేవిదంగా చూస్తామన్నారు మరియు మిర్యాలగూడ లో మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ని బత్తుల లక్ష్మారెడ్డి కోరారు ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి యల్ ర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం: జిల్లా వెల్ఫేర్ అధికారి కృష్ణవేణి

చిట్యాల ఆగస్టు 7(సాక్ష్యం):
తల్లిపాలు త్రాగడం వలన పుట్టిన పిల్లల్లో వ్యాధి నిరోధించే శక్తి ఉంటుందని జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి అన్నారు. తల్లిపాల వారోత్సవం కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలం నేరడ



గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ముర్రుపాలు వెంటనే పట్టించాలని వీటిలో కొలస్ట్రిన్ అనే పదార్థం ఉంటుందని తల్లిపాలు త్రాగడం వలన బిడ్డలు మేధావులుగా ఎదుగుతారని ఆరునెలల వరకు ఏలాంటి ఇతర పదార్థాలు ఇవ్వకుండా వాడాలి అనంతరం ఇతర ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించాలి. తల్లిపాలు పట్టించడం వలన తల్లి బిడ్డల మధ్యన ప్రేమ అనుబంధం ఏర్పడుతుంది.కాన్పు కాన్పుకు మధ్యన వ్యవధి ఉంటే తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ నకిరేకంటి సునీత,ఎంపీపీఎస్ హేమ,జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు ఉమారాణి, ఏఎన్ఎం విజయ,అంగన్వాడి టీచర్లు అలివేలుమంగ, సుజాత, జ్యోతి,నాగరాణి,గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

నారాయణఖేడ్ ఆగష్టు 07(సాక్ష్యం న్యూస్ ):
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ ఉమా భారతి ను మర్యాదపూర్వకంగా డబ్ల్యూ జే యం సి స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్, సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, వట్టిపల్లి మండల్ ప్రెసిడెంట్ నాగరాజు, వట్పల్లి మండల్ సెక్రటరీ రవీందర్, నాగలిగిద్ద మండల్ ప్రెసిడెంట్ క్రిష్ణ రాథోడ్, జర్నలిస్టులు శ్రీనివాస్, కృష్ణ, తదితరులు కలిసి సబ్ కలెక్టర్ ఉమా భారతిని యూనియన్ మెమోట్ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్ ఆనంద్ ఏకగ్రీవంగా ఎన్నిక

నారాయణఖేడ్ ఆగష్టు 07( సాక్ష్యం న్యూస్ )



సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ ఆగస్టు 2,3వ తేదీల్లో నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన జిల్లా మహాసభలో రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ ఆనంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ పదవి బాధ్యతను పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల వర్గాల కోసం కార్మికుల కోసం విద్యార్థి యువకుల కోసం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీని మరింత బలపరిచే విధంగా నిరంతరం కృషి చేస్తామన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్

## 65 లక్షల విలువ చేసి 250 కిలోల గంజాయి పట్టివేత.. రెండు కార్లు ఆర్ సెల్ ఫోన్లు సీజ్

చిట్యాల ఆగస్టు 7(సాక్ష్యం):
ఆంధ్ర ప్రదేశ్ నుండి ఢిల్లీ కి అక్రమంగా గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర గంజాయి ముఠా ను అరెస్ట్ చేసిన పోలీసులు. చిట్యాల పట్టణంలో



స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పి శివరాం రెడ్డి మాట్లాడుతూ గంజాయి తరలిస్తున్న నిందితుల నుండి 65 లక్షల విలువ చేసే 250 కిలోల గంజాయి తో పాటు రెండు కార్లు,ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం సుమారు కోటి రూపాయలు విలువచేసే వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది తెలిపారు.

నిందితులు మొనిస్,బబ్లు,నూర్ మొహమ్మద్,జమీల్,మంగల్,భాన,కన్హాయి బుధవారం నాడు చిట్యాల ఎస్సై రవి కుమార్ తన సిబ్బంది కలిసి చిట్యాల పట్టణం లో పెట్రోల్లింగ్ విధులు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపు గా వెళ్తున్న ఒక హెూండా సిటీ కారు చిట్యాల పట్టణం లో ని సుజన థియేటర్ సమీపం లో రోడ్డు పక్కన అనుమానస్పదంగా ఆపి ఉంచగా పోలీసులు కారు వద్దకు వెళ్లి కారు లో ఉన్నముగ్గురు వ్యక్తులను కిందికి దించి ఇక్కడ ఎందుకు ఉన్నారు అని వివరాలు అడుగుచుండగా అప్పుడు ముగ్గురు పారిపోవడానికి ప్రయత్ని%శీ%చగా అందులో ఒకర్ని పట్టుకోవడం జరిగింది మిగిలిన ఇద్దరు పారిపోయారు.అదే సమయం లో పైలట్ చేస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అక్కడికి రావడం తో అది కూడా వీరిదే అని ఆపుటకు ప్రయత్నించగా పోలీస్ సిబ్బంది మీదకు కారు తోలుచుండగా అట్టి కారు ను వెనుక నుండి పోలీసులు వెనుక నుండి లాటి తో కొట్టగా అట్టి కారు వెనుక అద్దం పగిలిపోయింది. పట్టుపడిన వ్యక్తి ని విచారించగా మేము గంజాయి ని తిస్కోని పోతున్నాము అని చెప్పటం జరిగింది. వెంటనే నార్కట్పల్లి సీఐ నాగరాజు కి తెలపగా సిబ్బంది తో వచ్చి చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ ను అలెర్ట్ చేయటం జరిగింది. మరొక కారు ను ఎస్సై కట్టంగూర్ సమాచారం మేరకు తన పోలీస్ స్టేషన్ పరిధి లో గుర్తించటం జరిగింది. కారు ను నేరస్తుడు కూడా



ధ్రువికరించటం జరిగింది. దీంతో అనుమానం వచ్చి ఆపి ఉన్న కారు ను తనిఖీ చేయగా అందులో ఎక్కువ మొత్తం లో గంజాయి ఉండటం తో పట్టుబడి నిందితుని గంజాయి, పారిపోయిన వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకోగా ఢిల్లీ లో ఉన్న కాశ్మీర్ గెట్ వద్దకు పిలిచి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుండి గంజాయి తిస్కోని రావాలి అని అందుకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఇస్తాను అని చెప్పి వారందరికి మూడు కార్లు స్విఫ్ట్ డిజైర్,మారుతీ సియాజ్, హెూండా సిటీ ఇవ్వగా, మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు ఆరుగురు వ్యక్తులు ఇట్టి మూడు కార్లలో ఢిల్లీ నుండి రోడ్డు మార్గం గుండా ఉత్తరప్రదేశ్, మధ్య ప్రదేశ్ మరియు మహారాష్ట్ర మీదుగా తెలంగాణా రాష్ట్రము లోకి ప్రవేశించి అక్కడి నుంచి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న అనకాపల్లి ప్రాంతానికి వెళ్ళగా అక్కడ మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ముందే చెప్పి ఉంచిన గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన గంజాయి ని అట్టి ఆరుగురు వ్యక్తులు రెండు కార్ల లో నింపుకొని ఒక కారు అట్టి రెండు కార్లకు పైలట్ గా తిరిగి మూడు కార్లు అక్కడి నుంచి రోడ్డు మార్గం లో ఢిల్లీ కి చేరుకొని అక్కడ మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు మూడు కార్లను ఒక పార్కింగ్ స్థలం లో వదిలేసి ఆరుగురి లో నలుగురు వ్యక్తులు అక్కడి నుంచి వెళ్ళిపోగా తదుపరి మిగిలిన ఇద్దరు బబ్లు అలియాస్ బబ్బు నగర్, జమీల్ కాశ్మీర్ గేటు మరియు అక్షర ధాం వద్ద గుర్తు తెలియని వ్యక్తులకు మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు గంజాయి ని అమ్ముతారు. వీరు ఇలా గత కొంత కాలంగా ఇట్టి పనులు చేస్తూ ఎప్పటి లాగే ఈనెల 1న రోజున ఢిల్లీ నుంచి మూడు కార్లలో రోడ్డు మార్గం లో ఈనెల 5 న అనకాపల్లి సమీపం లో ని ఒరిస్సా బోర్డర్ లో సుమారు 500 కేజీల గంజాయి ని కొనుగోలు చేసి హెూండా సిటీ కార్ లో 250 కేజీలు మారుతీ సియాజ్ కారు లో 250 కేజీలు నింపుకొని బుధవారం నాడు బయలుదేరి తెల్లవారుజామున చిట్యాల పట్టణం లోని సుజన థియేటర్ సమీపం లో చిట్యాల పోలీస్ వారు హెూండా సిటీ కారు తో 250 కేజీల గాంజా మరియు పైలట్ చేస్తున్న మారుతీ డిజైర్ కారు పట్టుబడి చేయటం జరిగింది.

ఇట్టి విషయమై చిట్యాల పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి పట్టుబడిన నూర్ మొహమ్మద్ రిమాండ్ కు పంపించడం జరిగింది తెలిపారు. ఈ కేసును చేదించిన పోలీసులను సీఐ నార్కట్పల్లి సిఐ నాగరాజు,చిట్యాల ఎస్ఐ మామిడి రవి కుమార్,హెడ్ కానిస్టేబుల్ మల్లేష్,మొహసిన్ పాషా, కానిస్టేబుల్ వెంకన్న,రాజేష్, మహేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

బోయిన్పల్లి, ఆగస్టు 7(సాక్ష్యం న్యూస్):
బోయిన్పల్లి లోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఎల్ ఓ సి కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన చెక్కులు అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులు మచ్చ బొల్లారం డివిజన్ రమేష్ కు రూ: 2,00,000, రవీంద్ర ఆదిత్య కు రూ: 1,70,000, రాకేష్ కు రూ: 60,000, నేరేడ్ మెట్ డివిజన్లలో సరిత కు రూ: 20,500, జయశ్రీ రూ: 60,000, సత్తమ్మ కు రూ: 30,000, వినాయక్ నగర్ డివిజన్ లోని శిరీష రూ: 27,000, సుబ్బయ్య రూ: 60,000, లావణ్య రూ: 59,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని సుధాకర్ రూ: 22,500, గౌతమ్ నగర్ డివిజన్ లోని రజిత రూ: 24,000, బాలమ్మ రూ: 16,500, సారిక రూ: 31,000, రాణిదాస్ రూ: 28,500, మొహమ్మద్ రఫీ రూ: 36,000, తదితరులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత, మాజీ



కార్పొరేటర్ మురుగేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం పరశు రాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, బైరు అనిల్, డోలి రమేష్, డిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, చిన్నం శ్రీనివాస్, శివగౌడ్, బాలకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, పవన్, రేవంత్ రెడ్డి, సర్వే నరేష్, నవీన్ యాదవ్, సుమన్ గౌడ్, ఉమేష్, ఫరీద్, సంపత్ యాదవ్, శ్రీనివాస్, వెంకటేష్, శ్రీధర్ రెబ్బ వాసు, విజయ్, అరుంధతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరిపడా వసతి గృహాలు నిర్మించాలి

### పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్

నర్సంపేట ఆగష్టు 7( సాక్ష్యం న్యూస్ ):
విద్యార్థులకు సరిపడా స్వంత సాంఘిక



సంక్షేమ వసతి గృహాలు నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న వసతి గృహాల డైట్ చార్జీలు విడుదల చేయాలని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు సరిపడా బీ.సీ,ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉషారాణికి గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం అజయ్ మాట్లాడుతూ నర్సంపేట సంక్షేమ హాస్టల్లో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని వారికి సరిపడా సంక్షేమ వసతిగృహాలు లేవని ఉన్న హాస్టలు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు సరిపడా బీ.సీ,ఎస్సీ,ఎస్టీ వసతిగృహాల్లో సరియైన వసతులు, సౌకర్యం లేవని,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతి గృహాలు లేకపోవడం వల్ల ఎంతోమంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో ఫీజులు కట్టలేక చదువులకు దూరమతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని హాస్టల్లో సీట్ల సంఖ్యను పెంచాలని, విద్యార్థులకు సరిపడా బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేటలో నూతన ఎస్సీ, ఎస్టీ, బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టల్స్ (ఎస్ఎంహెచ్) ను ఏర్పాటు చేయాలని తదనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా వార్డెన్లు రోజువారి మెనూ ప్రకారం భోజనం అందించేలా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల డైట్ బిల్లులు విడుదల చేయాలిని, ఎస్సీ, ఎస్టీ,బీసీ జనరల్ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కెజిబివిలలో చదువుకునే విద్యార్థుల డైట్ చార్జీలు జనవరి నుండి నేటివరకు విడుదల చేయాలని కోరారు. నెలల తరబడి డైట్ ఛార్జీలు పెండింగ్ లో ఉండడంతో గత్యంతరం లేక వార్డెన్లు అప్పులు చేయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల చివరికల్లా డైట్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్స్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. వర్షాకాలంలో విద్యార్థులకు డెంగ్యూ , మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వార్డెన్లు వసతి గృహాలకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్ ప్రశాంత్ కిషన్ రాకేష్ శ్రీకాంత్ చరణ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు అభివృద్ధి అంశాలపై చర్చించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు

సికింద్రాబాద్, ఆగస్టు 7 (సాక్ష్యం):
సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సమావేశమై, రాష్ట్రానికి సంబంధించిన రైలు అభివృద్ధి అంశాలపై చర్చించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఆగష్టు 7 (సాక్ష్యం న్యూస్ ) :
రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన





కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం బాపు నగర్ గ్రామా వివిధ పార్టీలకు చెందిన 15 మంది యువకులు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బానోత్ ఈరమ్మ ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. రాణా ప్రతాప్ రెడ్డి బీజేపి జెండా ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా రాణా మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చెన్నారావుపేట మండలం సూర్యాపేట తండాలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని బీజేపీ జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా పార్టీలోకి వచ్చిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా,వారికి ఎప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,రవి రెడ్డి ,ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు ,మురహరి విజయ్ ,ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,తల్లపెల్లి భవానీ రఘు,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ , సంతోష్, వెంకన్న, మల్లన్న,హరీష్,హరికృష్ణ,నరేష్, శశీందర్ ,సుధాకర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో భద్రతా చర్యలు

**బాలకార్మికులు లేకుండా పర్యవేక్షణ**
**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

ఏలూరు,ఆగస్ట్ 7(సాక్ష్యం): రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లలో ఎటువంటి బాల కార్మికులు పనిచేయకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లాలోని ఆక్వాకల్చర్ యూనిట్స్ కి సంబంధించి జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ- సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రీ ప్రాసెసింగ్,ప్రాసెసింగ్ యూనిట్ లో కార్మిక శాఖ సంక్షేమానికి సంబంధించి, మత్స్యకార సంక్షేమ శాఖ, కాలుష్య నియంత్రణ శాఖ, పరిశ్రమ శాఖ, ఎంపెడ్ శాఖలకు సంబంధించిన చట్టాల అమలు ఏ విధముగా జరుగుచున్నాయో పరిశీలించవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో బాల కార్మికులు లేకుండా చూడాలని అదేవిధంగా మహిళా కార్మికుల పనికి సంబంధించి సంక్షేమ నిబంధనల అమలు చట్టప్రకారం జరగాలని ఆదేశించారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికుల పిల్లలు బడి బయట ఉన్నట్లు- గుర్తించినట్లయితే వారిని పాఠశాలలో నమోదు చేయించి తగిన విద్యా వసతులు కల్పించాలని డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆక్వా రైతులకు చేపల మరియు రొయ్యల సాగులో నిషేధిత యాంటీ- బయోటిక్స్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సును ఏర్పాటు-చేయాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్, కమిటీ- నోడల్ అధికారి పి. శ్రీనివాస్, సంయుక్త కార్మిక కమిషనర్ ఏ.రాణి జిల్లా మత్స్యశాఖ అధికారి బి.నరసయ్య జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు , కాలుష్య నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు మరియు కర్మాగారాలు, ఎంపెడ్ శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు హాజరయ్యారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

విజయవాడ,ఆగస్ట్ 7(సాక్ష్యం): కడప జిల్లాలో రెండు జడ్పీటీ-సీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుందన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది..

# చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

**ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం**

**ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ది**

**నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు**

**గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం**

**చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు**

మంగళగిరి,ఆగస్ట్ 7(సాక్ష్యం): రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పాటైన వీవర్‌శాలను సందర్శించారు. అక్కడ చేనేత కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ది చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే.

92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన



ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెదన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెదన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు-గా చేనేత ఉత్పత్తులపై విధించే 5 శాతం జీఎస్టీని రీయింబర్స్ చేస్తాం. దీనికి ఏడాదికి రూ.15 కోట్లను ప్రభుత్వం భరిస్తుంది. రూ.5 కోట్లతో పొదుపు నిధి ఏర్పాటు చేస్తున్నాం. 5,386 మంది చేనేత కళాకారులకు దీనితో ప్రయోజనం చేకూరుతుంది' అని ముఖ్యమంత్రి వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటుందని, రాష్ట్రంలోని మాస్టర్ వీవర్లు, కళాకారులు ఉత్పత్తుల్లో రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించారని అన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు- చేస్తామని సీఎం ప్రకటించారు. 'చేనేత పరిశ్రమను ముందుకు తీసుకెళ్లాలనే తపన ఉన్న పారిశ్రామికవేత్త సుచిత్రా ఎల్లాను సలహాదారుగా పెట్టు-కున్నాం. వన్ ప్రొడెక్ట్, వన్ డిస్ట్రిక్ట్ కింద రాష్ట్రానికి వచ్చిన 9 అవార్డుల్లో 4 చేనేత రంగానికే వచ్చాయి. ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెట్ విస్తరిస్తున్నాం. ఇప్పటికే 2 వేల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీలో నమోదయ్యాయి. చేనేతకు చేయూతను ఇచ్చేందుకు నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద 5 చోట్ల కొత్త హ్యాండ్లూమ్ క్లస్టర్లను ప్రారంభిస్తున్నాం. మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలో రూ.74 కోట్లతో ఈ క్లస్టర్ల ఏర్పాటు-జరుగుతోంది. వీటి ద్వారా 11,374 మంది చేనేత మహిళలకు లబ్ధి కలుగుతుంది' ముఖ్యమంత్ర వివరించారు. చేనేత వర్గాల ప్రయోజనం కోసం సత్యాగ్రహం చేసిన చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిపై ఎన్నారై ఆస్పత్రి సమీపంలో ఏర్పాటు- చేసిన చేనేత సర్కిల్లో ప్రగడ కోటయ్య కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. టీ-డీపీకి, చేనేత కార్మికులకు మధ్య అవినాభావ సంబంధం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదినే నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సగం ధరకే చీర, ధోవతి ప్రవేశపెట్టి నేతన్నకు ఉపాధి కల్పించారని చంద్రబాబు గుర్తు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మంది ఆధారపడి జీవిస్తున్న రంగం చేనేత రంగం. దాదాపు 1,22,644 కుటు-ంబాలు ఈ రంగంలో ఉన్నాయి. అధికారంలో ఉంటే మేలు చేశాను... ప్రతిపక్షంలో ఉంటే మీ తరపున పోరాటాలు చేశాం. 2014-2019 మధ్య రూ.110 కోట్లతో చేనేత కళాకారుల రుణాలు మాఫీ చేశాం. 55,500 మంది కార్మికులకు రూ.2 లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలిచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మరమగ్గాల కొనుగోలుకు 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు- ఖర్చు చేశాం' అని ముఖ్యమంత్రి వివరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మంగళగిరిలో టీడీపీ ఒకసారి మాత్రమే గెలిచిందని, అందుకే ఆలోచించి పోటీ- చేసే నియోజకవర్గం ఎంపిక చేసుకోవాలని గతంలో తాను లోకేష్‌కు సూచించానని సీఎం చంద్రబాబు వఅన్నారు. అయినా లోకేష్ మంగళగిరిలోనే పోటీ-చేసి మొదటిసారి 5 వేల ఓట్ల తేడాతో ఓడిన చోటే మళ్లీ 91 వేల మెజారిటీ-తో గెలిచారని అన్నారు.




'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో 873 మంది నేతన్నల కోసం అత్యాధునిక రాట్నాలు ఇచ్చారు. వీవర్ శాల ఏర్పాటు- చేసి 20 మగ్గాలు పెట్టారు. 3 వేల కుటు-ంబాలకు బట్టలు పెట్టి పట్టాలు అందించారంటే అదీ పేదల పట్ల, చేనేతల పట్ల లోకేష్ చిత్తశుద్ధికి నిరద్శనం. పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్‌గా నందం అబద్ధయ్య, డైరెక్టర్‌గా కందుల నాగార్జున, టీ-టీ-డీ బోర్డ్ మెంబర్‌గా తమ్మిశెట్టి జానకిదేవి, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్‌ను నియమించాం' అని అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి వెనుకబడిన వర్గాలు తోడుగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... గత ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే బిసిల కోసం ఆదారణ పథకాన్ని తెచ్చాం. 2014 తరువాత ఆదరణ 2 ద్వారా రూ.964 కోట్లు- పనిముట్లు- కోసం ఖర్చు పెట్టాం. త్వరలో ఆదరణ పథకం-3 తీసుకొస్తాం. బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా నిలుస్తుంది. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు-బడ్జెట్‌లో కేటాయించాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచాం. సెలూన్‌లకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తాం. 40 వేల నాయిబ్రాహ్మణ కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం. బార్లలోనూ 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. మత్స్యకారులసేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థికసాయం అందించాం. వడ్డెరల కోసం 10 శాతం క్వారీలు కేటాయిస్తాం. యాదవుల కోసం పాడి పరిశ్రమలో ప్రోత్సాహం అందిస్తాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు- బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీలను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరింపులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీ-డీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలక శాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం.' అని సీఎం అన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు




మంగళగిరి,ఆగస్ట్ 7(సాక్ష్యం): భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు- చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు-రుణాలు ఇచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం. చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు- ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటు-చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటు-చేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటు-చేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు-, ఆర్థికసాయం అందజేయడం జరిగింది.

యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటు-న్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు- డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటు-ంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం. నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు- విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. థ్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటు-చేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పోరేషన్ ఏర్పాటు-చేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సీఎం సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నానని లోకేశ్ వివరించారు. ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు , మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్ అన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జోష్ వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్ధిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు. చంద్రబాబు సహకారంతో 31 కమ్యూనిటీ- హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటు-చేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబు గారికి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్ధయ్య గారిని పద్మశాలీ కార్పోరేషన్ చైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్‌గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎమ్ఐడీసీ చైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని పద్మశాలీలకు తెలియజేస్తున్నానని అన్నారు. చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు-చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు కి అందజేశారు.

## కొత్తగూడెం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

– ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి – పరంగి రాము

– ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి – ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్)** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గ్రామ ప్రజలందరూ ముత్యాలమ్మ పండగ సందర్భంగా శ్రావణమాసంలో జరుపుకునే వనభోజనాల కార్యక్రమమును చిన్న పెద్ద పిల్ల పాపలతో సకుటుంబ సమేతంగా బయలుదేరి గ్రామంలోని కులదైవాలకు గ్రామ దేవతలకు బోనాలు ఎత్తుకొని వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి. పరంగి రాము మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని వచ్చే సంవత్సరం నాటికి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ముత్యాలమ్మ తల్లి నూతన గుడి నిర్మాణం చేపట్టేటందుకు గ్రామ ప్రజలు అందరూ కలిసి ముందుకు సాగాలని ఘనంగా వేడుకలు నిర్వహించుకోవాలని మనస్పూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురికి పరామర్శ

– మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు





**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండలంలో చిరుమర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక నాయకులు మోదుగు సత్తిరెడ్డి, కొండా యల్లయ్య, మోదుగు జైపాల్ రెడ్డి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి నివాసాలకు చేరుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భాస్కరరావు వెంట మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, కూరెళ్ళ వెంకట చారి,నక్క సైదులు,నాగాచారి,తండు మహేష్,లింగరాజు,జబ్బార్,నాతల కరుణాకర్ రెడ్డి,పొరెడ్డి నాగిరెడ్డి,అవిరెండ్ల వెంకన్న,గుమ్మరి సందీప్,కొండా భరత్,నక్కల ఉపేందర్,మల్లోజు చంద్రమౌళి,వడ్డీ ఉపేందర్, వడ్డీ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## శ్రావణ గురువారం సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు,

దాత ముంద్రా రామారావు రమాదేవి, నలమోతు గిరిచంద్ర తేజస్విని, అనిల్ కుమార్ రమాదేవి





**కోదాడ ఆగస్టు 7( సాక్ష్యం**కోదాడ మండలం నల్లబండగూడెం సాయి మందిరంలో శ్రావణ గురువారం సందర్భంగా ముంద్రా రామారావు రమాదేవి, నలమోతు గిరిచంద్ర తేజస్విని, అనిల్ కుమార్ రమాదేవి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గుళ్లపల్లి సురేష్, రవీంద్రబాబు,రమేష్,చెరుకూరి ప్రభాకర్, , సతీష్, పాపల్ల ప్రణీత్, పర్వాతనేని కృష్ణయ్య, శేషు, అర్చకులు సాయి శర్మ, శేషు నల్లపాటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

## గిద్ద ప్రభుత్వ పాఠశాలలో రక్షాబంధన్

**రామారెడ్డి ఆగస్టు 7( సాక్ష్యం)** రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో గురువారం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కన్నయ్య మాట్లాడుతూ అన్నా చెల్లెలు యొక్క అనుబంధాన్ని తెలియజేస్తూ రక్షాబంధన్ కార్యక్రమం ప్రాముఖ్యత సంతరించుకుందని అనైతిగా వస్తున్న వివిధ రకాల కథల సారాంశం నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి రక్ష అనే వివరణతో పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు, మాణిక్యం, రాజేశ్వర్, మహేష్, స్వప్నప్రియ, కైలాష్, ఖాసీం, పి ఈ టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందజేత



**చిట్యాల ఆగస్టు 7(సాక్ష్యం)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన దేశ బోయిన గోపమ్మ ఇటీవల కాలంలో మరణించడంతో ఆమె సంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చీమల వీరేశం,దేశ బోయిన బిక్షమయ్య, అంశాల సత్తయ్య, ఉంగరాల పటేల్,కాటం సత్తయ్య దేశబోయాన అండాలు,దేశ బోయిన మల్లేష్, దేశబోయిన లింగస్వామి, గోలి శంకరయ్య, దండు సత్తయ్య, దొండ యాదయ్య, దేశబోయిన పాపయ్య, తాటికొండ పెద్దులు, దేశబోయిన లింగయ్య,బైకానీ మహేష్, బైకానీ స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాల అవగాహన సదస్సు



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని శిరీష ఆసుపత్రిలో ప్రముఖ సీనియర్ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ అంజయ్య ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు లో గర్భిణీలకు, ప్రసవానికి దగ్గరలో ఉన్న మహిళలకు తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో డాక్టర్ శిరీష వైద్య బృందం పాల్గొన్నారు.

## ఎంఈఓ సలీం షరీఫ్‌కు రాఖీ కడుతున్న మహిళా ఉపాధ్యాయులు

బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుక

**కోదాడ ఆగస్టు 7 (సాక్ష్యం )** కోదాడ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈఓ, హెడ్మాస్టర్ ఎండి .సలీం షరీఫ్ కు మహిళా ఉపాధ్యాయులు ముందస్తుగా రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుక చేశారు. పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులకు రాఖీ కట్టి నారు. పాఠశాల విద్యార్థి నిలు విద్యార్థులకు రాఖీ కట్టడం జరిగింది. ఆగస్టు 8 ,9 ,10 తేదీలు వరుస సెలవులు రావడ వలన ముందస్తుగా గురువారం నాడు పాఠశాలలో రాఖీ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి గోవిందు తల్లి దశ దినకర్మ



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 07 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని శ్రీనివాస నగర్ లోమాజీ ఎంపీటీసీ వాసంశెట్టి గోవిందు తల్లి ఇటీవల కాలంలో మృతి చెందారు కాగా ఈరోజు ఆమె దశదిన కర్మను శ్రీనివాస్ నగర్ ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు తిప్పన విజయసింహారెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బారెడ్డి అశోక్ రెడ్డి, బాబ్జి, శ్రీరామ్, మాలవత్ రవీందర్ నాయక్, వెంకన్న, గణేష్, గోవింద్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## సమస్యలపై సబ్ కలెక్టర్ ఉమా హారతిను కలిసిన అలిగే జీవన్



**నారాయణఖేడ్ ఆగస్టు 07( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో పలు సమస్యలపై ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ని కలిసిన న్యాయవాది, ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం లో రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సబ్ కలెక్టర్ ఉమహారతి కి విన్నవించారు. వెంటనే మారమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, లేని పక్షం లో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం తడ్కల్ మండల అధ్యక్షులు లాల్ కుమార్, ఉపధ్యక్షులు అంజి, గంగారాం, రాజు, సాయిలు, డేవిడ్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్







**కోదాడ ఆగస్టు 7 (సాక్ష్యం)** విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమను గుర్తించి బాగా చదువుకొని, జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని పీ సీ సీ డెలిగేట్, కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ బాయ్స్ క్యాంపస్ లో జరిగిన ఫ్రెషర్స్ పార్టీ లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేగ శ్రీధర్, కంభంపాటి శ్రీనివాస్, పిడతల శ్రీనివాస్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

– నాచారం ఈఎస్ఐ హాస్పిటల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవ వేడుకలు






**సికింద్రాబాద్, ఆగస్టు 7 (సాక్ష్యం)** ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఈఎస్ఐ హాస్పిటల్ నాచారం లో పిల్లల విభాగం అధిపతి డా.చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వైద్యులు డా. కమల డా. శ్వేత డా.సతీష్ డా. సతీష్ డా.విజయకుమార్ డా. రవి డా.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని తల్లి పాల తోనే పిల్లలు ఆరోగ్య వంతులు గా తయారు అవుతారని తెలియ చేశారు. పిల్లల విభాగం అధిపతి డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మహిళ తనకు పుట్టిన పిల్లలకు కనీసం 6 నెలలు తప్పని సరిగా తల్లి పాలు ఇవ్వాలని తల్లి పాలతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మహిళ కు బ్రెస్ట్ క్యాన్సర్ ఇతర క్యాన్సర్ లు రావని పిల్లలు లో మానసిక శారీరక ఆరోగ్యం కలిగి సంపూర్ణ ఆరోగ్యం తో పిల్లలు పెరుగుతారని రోగ నిరోధక శక్తి కూడా తల్లి పాలు ద్వారా పిల్లలు కి వస్తుందని తెలియ చేసారు.

## పీఆర్ అనేది ప్రజల జీవితాల్లోని అపోహలను తొలగించే అత్యంత ప్రభావశీలమైన సాధనం

– ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి – సివిఎన్ పీఆర్ఎస్ఐ ఉత్తమ పీఆర్అఫీసర్ జాతీయ అవార్డు – సింగరేణి – సీపీఆర్వోకు ప్రదానం






**సికింద్రాబాద్, ఆగస్టు 7 (సాక్ష్యం)** పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ అండ్ డా.సివిఎన్ ఫౌండేషన్ సంయుక్తంగా గురువారం "జాతీయ పబ్లిక్ రిలేషన్స్ విద్యా దినోత్సవం" ను ఘనంగా నిర్వహించారు. డా.సివి నరసింహారెడ్డి 93వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం రెడ్ హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐ (ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, "డా.సివిఎన్ రెడ్డి జీవితము, వారి ప్రజారవాణా రంగానికి చేసిన విశిష్ట సేవలు ప్రతి పీఆర్అఫీసర్‌కు ప్రేరణగా నిలుస్తాయనీ" అన్నారు. ప్రచారం ద్వారా అపోహలను తొలగించడంతోపాటు, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం పీఆర్ ప్రాధాన్యం అని చెప్పారు. పీఆర్ విద్యను అంతరశాఖల శైలి (ఇంటర్‌డిసిప్లినరీ) లో నేర్పాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. ప్రతి సంస్థలో పీఆర్ విధానాలను అవలంబించాల్సిన అవసరం ఉందని, పీఆర్అఫీసర్లు నేటి పరిస్థితుల్లో మల్టీ టాలెంట్ వ్యక్తులుగా ఎదుగుతున్నారని కొనియాడారు. పీఆర్ఎస్ఐ జాతీయ అవార్డు ప్రదానంఈ వేడుకలో 2023 సంవత్సరానికి "డా.సివిఎన్–పీఆర్ఎస్ఐ ఉత్తమ పీఆర్అఫీసర్ జాతీయ అవార్డు" ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఎస్.డి.ఎం. సుబ్బాని, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కు ప్రొఫెసర్ చక్రపాణి ప్రదానం చేశారు. అలాగే జ్యూరీ ప్రశంసా పత్రం ను శ్రీ రామ్ కుమార్ సింగారం, డైరెక్టర్, క్యాటలిస్ట్ పబ్లిక్ రిలేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై వారికి అందజేశారు.అనంతరం ఉత్తమ పీఆర్అధ్యాపకులు, విద్యార్థులు, పీఆర్సిలను సన్మానించారు.....పాఠశాలల్లో పీఆర్ – సామాజిక చైతన్యం కోసంఈ సందర్భంగా "పీఆర్ ఇన్ స్కూల్స్" అనే వినూత్న కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. పాఠశాలల స్థాయిలోనే పబ్లిక్ రిలేషన్స్ పరిజ్ఞానం అందించి, సమాజంలో సానుకూలత పంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డా.అజిత్ పాఠక్, జాతీయ ఉపాధ్యక్షుడు (దక్షిణ) యు.ఎస్.శర్మ, పీఆర్ఎస్ఐ న్యాయ సలహాదారు, పీఆర్ వాయిస్ సంపాదకులు వై.బాబ్జీ, సివిఎన్ ఫౌండేషన్ ప్రతినిధులు సి.రవీందర్ రెడ్డి, సి. రామదేవి, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డా.యాదగిరి కంభంపాటి, కార్యదర్శి అపర్ణా రాజ్హన్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్ రంగానికి చెందిన 200 మందికి పైగా నిపుణులు పాల్గొన్నారు.

## చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగుల నివారణ తధ్యం

వైద్యాధికారి డాక్టర్ కవిత



**ఆగస్టు 07 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే నులిపురుగుల నివారణ తధ్యం అని వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ కవిత మాట్లాడుతూ..ఈనెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలంటే అందరి సహకారం అవసరమన్నారు. నులిపురుగుల నివారణ దంతాలపల్లి, నరసింహుల పేట మండలాలలో 1 నుండి 19 సంవత్సరాలు వయసున్న 14,519 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ఇవ్వాలన్నారు. నులిపురుగులు ఉన్న పిల్లల్లో తరచుగా కడుపునొప్పి, ఆకలి మందగించడం,చదువు పై శ్రద్ధ తగ్గడం, రక్తహీనత, బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు తల్లిదండ్రులు కూడా సకాలంలో హాస్పిటల్ కి తీసుకువెళ్లి చూపించాలని వ్యాధి నివారణకై తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో పర్మి విజయ, ఎంపీఓ అప్సర్ పాషా,ఎంఈఓ,శ్రీదేవి, నరసింహుల పేట మండల్ తహసిల్దార్ రమేష్ బాబు, ప్రిన్సిపాల్ ,స్కూల్ హెడ్మాస్టర్లు, హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ , సుజాత,ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా పకడ్బందీగా చర్యలు





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (సాక్ష్యం)** జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులకు సంబంధించి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు ఏడవ వార్డు సభ్యుల వినతి



**నారాయణపేట టౌన్, ఆగస్టు 7 (సాక్ష్యం)** ఈ నెల 9 న నారాయణపేట పట్టణంలోని ఏడవ వార్డులో జరిగే శ్రీశ్రీశ్రీ జగలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు చెత్త బండిని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఆలయ కమిటీ సభ్యులతో పాటు వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చిత్తాను తొలగించి భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఆలయం వరకు వీధి దీపాల సౌకర్యం కల్పించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించే చూడాలన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెత్త బండిని ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు, ఏడవ వార్డు పెద్దలు తదితరులు ఉన్నారు.

## లక్ష్మీపల్లిలో పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**దేవరకద్ర ఆగస్టు 7 (సాక్ష్యం)** అన్నా చెల్లి, అక్కా తమ్ముడి అనుబంధానికి ప్రతీకైన రక్షా బంధన్ వేడుకలు దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం వైభవంగా నిర్వహించారు. నేను నీకు రక్ష ... నీవు నాకు రక్ష మనందరం మన దేశానికి, ధర్మానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం మిఠాయిలు తిని పించుకొని రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను, రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు. సోదరుల, సోదరీమణుల ప్రేమ, ఆప్యాయతలకు రక్షా బంధన్ వేడుకలు ఒక ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా రాఖీ పర్వదిన వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, తూడి నాగేశ్వర్ రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

### పోస్ట్ కార్డ్ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన
## మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరోఆగస్టు 7 (సాక్ష్యం)** భారత కరెన్సీ నోట్ల పైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ఉండాలని చేస్తున్న పోస్ట్ కార్డ్ ఉద్యమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలిపారు. డిల్లీ లోని తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్ట్ కార్డ్ ఉద్యమానికి తన మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయులందరికీ రాజ్యాంగాన్ని అందించి వారి హక్కులను వారికి అందించి భారతదేశానికి దశ దిశను నిర్దేశించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ను భారత కరెన్సీ పైన ఉంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మైత్రి యాదయ్య గోనేల శ్రీనివాస్ తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ



**మల్దకల్ ఆగస్టు 7 (సాక్ష్యం)** జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మల్దకల్ మండలంలో గొర్రెలకు మేకలకు నీలి నాలుక వ్యాధి(బ్లూ టంగ్)నివారణ టీకాల కార్యక్రమం జరిగింది. గురువారం నాడు మల్దకల్ మండలం నందు అమరవాయి గ్రామంలో ఉచిత నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశు వైద్యాధికారి డా.పి.వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. జిల్లా పశు వైద్య అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణ నష్టం నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. ఈ వ్యాధి సోకిన జీవాలకు104 నుంచి107ఎఫ్ డిగ్రీల వరకు జ్వరం ఉంటుంది. వ్యాధి సోకిన గొర్రెల పెదవులు, చిగుళ్ళు వాచి పెదవుల లోపలి భాగం ఎర్రబడి చిన్న చిన్న గుల్లలు ఏర్పడతాయి. వ్యాధి చివరి దశలో నాలుక నీలిరంగంలో మారుతుంది. వర్షాకాలంలో నీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశం ఉన్నందున యాజమాన్యం ముందస్తు చర్యల్లో భాగంగా గొర్రెలకు,మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1200 గొర్రెలు మరియు 50 మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి పశు వైద్యాధికారి డా. ఉష,జూనియర్ అసిస్టెంట్ భీమయ్య, పశు వైద్య సిబ్బంది పశుఘన సహాయకులు(లైవ్ స్టాక్ అసిస్టెంట్) గోవర్ధన్, సిబ్బంది మధు, గోపాల్ మిత్ర ఆంజనేయుల పాల్గొనటం జరిగింది.

## ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (సాక్ష్యం)**వ్యాపార పరంగా చేనేత కార్మికులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని చేనేత కార్మికులందరికీ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు అందజేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఉత్తమ చేనేత కార్మికులకు శాలువ, మెమోంటోలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేతన్న భీమా, లక్ష రూపాయల రుణ మాఫీ, నేతన్న పొదుపు వంటి పథకాల ద్వారా చేనేత కార్మికులను ఆదుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ద్వారా ఇటీవలే లక్ష రూపాయల వరకు ఉన్న చేనేత రుణాలను మాఫీ చేయడం జరిగిందని, చేనేత భరోసా కొరకు ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు సైతం ఆహ్వానించిందని గుర్తుచేసారు. చేనేత కార్మికులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకునేందుందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ సైతం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం ద్వారా కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందని, వీటన్నింటినీ చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకొని మెరుగైన వస్త్ర ఉత్పత్తులు చేసి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని సూచించారు. జిల్లాలోని చేనేత కార్మికులు తయారు చేసిన వస్తువులు, వస్త్రాలు ఇస్తే వాటికి డబ్బులు ఇవ్వటమే కాకుండా వాటిని కలెక్టరేట్ లో ప్రచార నిమిత్తం నమూనా గా పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు ప్రతి సోమవారం చేనేత దుస్తులు వేసుకొని విధులకు హాజరు అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా చేనేత కార్మికులు సైతం ఆధునిక సాంకేతికత సహాయంతో నాణ్యమైన కొంగొత్త వస్త్రాలు ఉత్పత్తి చేసి పోటీ ప్రపంచంలో నిలబడాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. జిల్లాలో 590 మంది చేనేత కార్మికులకు చేనేత పింఛన్లు ఇస్తున్నట్టు తెలిపారు. బ్యాంక్ లింకేజి రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు మాధవి, హితస్విని, ఫజియ సుల్తానా, ఉపన్యాస పోటీలో ఎస్. నవ్య, సౌమ్య, గౌతమిలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమెంటోలు బహూకరించారు. అనంతరం కలెక్టర్, అధికారులు చేనేత స్టాళ్లు తిలకించారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రియాంక, వెల్టూరు చేనేత సొసైటీ అధ్యక్షుడు వెంకటయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలలో విద్యార్థులకు
## ఐరన్ మందులు పంపిణీ







**దేవరకద్ర ఆగస్టు 7 (సాక్ష్యం)** దేవరకద్ర మండల కేంద్రంలో యుపిఎస్ పాఠశాలలో గురువారము విద్యార్థులకు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది వారు ఐరన్ మందులను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా విద్యార్థులు ఐరన్ మాత్రలు వేసుకోవాలని వైద్య అధికారులు కోరారు. బలం కోసం ఈ ఐరన్ మాత్రలు పనిచేస్తాయని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్వాన స్థితిగా తయారైన బీటీ రోడ్లు



**దేవరకద్ర ఆగస్టు 7 (సాక్ష్యం)** మండల పరిధిలోని బసవపురం పెద్ద రాజమూర్ మధ్యలో బిటి రోడ్డు అద్వాన స్థితిగా తయారైందని ప్రజలు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పెద్ద రాజమూర్ వాగు నుంచి ఇతర గ్రామాలకు ఇసుక బెంజ్ ల ద్వారా వెళ్లడం వల్ల బీటీ రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని వాహనదారులు ప్రజలు అంటున్నారు. రోడ్లు పూర్తిగా దెబ్బతిని పోతున్నాయని వాహనదారులు సొంత గ్రామానికి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్నదని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై తాహసిల్దార్ కు సమాచారం ఇచ్చినా కూడా ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ తీసుకొని దెబ్బతిన్న బీటీ రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

### కట్టుదిట్టమైన
## భద్రత నడుమ ఈవీఎం గోదాం




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (సాక్ష్యం)** జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ధనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివిధ రాజకీయ నాయకులకు వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ



**దేవరకద్ర ఆగస్టు 7 (సాక్ష్యం)** మండల పరిధిలోని బలుసు పల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో గురువారం రేషన్ కార్డులు లబ్దిదారులకు ఆర్ ఐ శరత్ నాయక్ అధర్వ్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలుసుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట చంద్రమౌళి,రేషన్ షాప్ డీలర్ గొల్ల శ్రీ లక్ష్మీ మరియు దుబ్బా అంజనేయుల్లు. బొలగం శంకర్,వడ్డే అంజి, రాము. గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు
### – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**కల్వకుర్తి, ఆగస్టు 7 (సాక్ష్యం)** భోజనంలో నాణ్యత లోపిస్తే కటింగ్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, బాత్ రూంలు, లైబ్రరీ తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నాణ్యత లోపిస్తే అధికారులపై వేటు వేసేందుకు వెనుకాడేది లేదని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ తదితర ఖర్చులన్నింటినీ 40 శాతం మేర పెంచిందని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం పరచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... మధ్యాహ్నం భోజనం నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో కూడిన వ్యవహారంగా భావించి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పు, కారం, మంచి నూనె ఇతర సామగ్రి నాణ్యత కలిగి ఉండాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. పరిశుభ్రమైన వంట గదిలో భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని, సురక్షిత త్రాగునీరు ఏర్పాటు చేసి భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కునేలా తగిన సూచనలు చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులందరూ కష్టపడి చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యను ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్ఫూర్తి నింపారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖపడవచ్చని, కుటుంబ తలరాతను మార్చగలిగే శక్తి విద్యకే ఉందని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని సమయం వృథా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతంగా చదువుకుని నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వారి వెంట కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం ఉపాధ్యాయులు ఉన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తాం : ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 7:
చివరి ఆయకట్టు వరకు సాగునీరు నది ఒడ్డున ఉన్న అర్గుల్ రాజారం 'గుత్ప' ఎత్తిపోతల పథకం ద్వారా



అందిస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం అర్గుల్ రాజారాం ఎత్తిపోతల పథకం నీప్రారంభించినఅనంతరం ఆయన మాట్లాడుతూ, నందిపేట్ మండలం ఉమ్మెడ శివారులో వద్ద గోదావరి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి గోదావరి నీటిని విడుదల చేయడం జరిగింది. గోదావరి లో నీరు 40 టీఎంసీ నీటి నిలువ ఉంది ఎత్తిపోతల ద్వారా 3 టీఎంసీల నీరు అవసరం ఉంది. దానికి అనుగుణంగా నీరు విడుదల ఉంటుంది అని మొత్తం 38 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని,అందులో 35 వేల ఎకరాలు ఆర్మూర్ నియోజకవర్గం 3 వేల ఎకరాలు బాల్కొండ నియోజకవర్గం రైతులకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు. గుత్ప లిఫ్ట్‌తో చెరువుల్లోకి నీరు చేరి, భూగర్భ జలమట్టం పెరిగి బోర్లు నిండుగా పోస్తున్నాయి. పథకం పరిధిలోని చివరి ఆయకట్టు వరకూ సరిపడా నీరు అందుతుందని నందిపేట్, మాక్లూర్, వేల్పూర్, ఆర్మూర్, బాల్కొండ మండలాల్లోని 38,792 ఎకరాల ఆయకట్టు ఉన్నది. . గుత్ప ఎత్తిపోతల పథకంతోపాటు నందిపేట్ మండలంలో 9 మినీ ఎత్తిపోతల పథకాలు నడుస్తున్నాయని,వాటన్నింటినీ కలుపుకొని నందిపేట్ మండలంలో సుమారు 30వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. ఇందులో 70 శాతానికి పైగా వరిసాగవుతున్నది. సోయా,మక్కజొన్న,కూరగాయలు మిగతా విస్తీర్ణంలో సాగవుతున్నాయనీపేర్కొన్నారు ఆయకట్టు అంతటికీ నీటిని అందిస్తాం.
ఆయకట్టు పరిధిలోని పంటలకు సరపడా సాగునీరు అందుతున్నది. రైతులు తొందరపడొద్దు. నీటికోసం



పోటీ పడకుండా ఆయకట్టు అంతటికీ వంతుల వారీగా అందిస్తాం. అందుకు సంబంధించి ఉన్నతాధికారులు సిద్ధం చేసిన ప్రణాళికలను అనుసరిస్తూ నీటిని వదులుతున్నాం. రైతులు సంయమనంతోనీటినిసద్వినియోగం చేసుకోవాలి.అన్నారు. నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన గుత్ప ఎత్తిపోతల ప్రాజెక్టు రైతులకు దీర్ఘకాలికంగా మేలు చేస్తుందని అలాంటి నాయకుడు పేరు చిరస్మరణీయమైతుందని అలాగే నాయకులు ఉంటారు పోతారు వారు చేపట్టిన పనులు గుర్తు ఉంటాయని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే పనులు చేయాలని లక్కంపల్లిలో ఉన్న సెజ్ లో 20వేల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని నాయకులు ప్రతిపక్షం కానీ ప్రజలు కాదని ప్రజల సొమ్ము ప్రజలకు ఇవ్వాలని దయచేసి ముఖ్యమంత్రి నాయకులపై ప్రేమ లేకున్నా ప్రజలపై జాలి చూపించాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న విట్టల్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు పటేల్ రాజు, భూతం సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరాన్ని పండబెట్టి.. పంటలు ఎండబెట్టేందుకు కాంగ్రెస్ కుట్ర

### మాజీ ఎమ్మెల్యే పెద్ధి సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఆగష్టు 7 (సాక్ష్యం న్యూస్ ):
కాళేశ్వరం ప్రాజెక్టును పండబెట్టి , రైతుల పంటలు ఎండబెట్టే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు.



ఈసందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట సిద్ధం చేసుకున్నాక ఎస్సారెస్పీ నీటి విడుదలను కుదించడం సిగ్గులేని చర్య అని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయకుండా ఎల్ఎండిని ఎండబెట్టారన్నారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా మోసం చేస్తూ వస్తుందని ఆరోపించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాడు ముందు చూపుతో నీటిని నిల్వ చేసి రైతులకు పుష్కలంగా సాగునీరందించిన ఘనత చరిత్ర పుటల్లోకి ఎక్కిందన్నారు.

నేడు కాంగ్రెస్ రాజకీయ దురుద్దేశంతో రైతుల పంటలను ఎండబెడుతున్నారన్నారు. కెసిఆర్ పై హరీష్ రావు పై బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లలానే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు సైతం వెనుకాడడంలేదని విమర్శించారు. నీళ్లను ఎత్తిపోసే అవకాశం ఉన్న కాంగ్రెస్ కుట్ర కోణంలో ఆ పని చేయకుండా రైతులను ఆగం చేస్తుందన్నారు. రైతుల నోట్లో మట్టి కొట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారు అని ప్రశ్నించారు. రైతు తిరుగుబాటుకు కాంగ్రెస్ గురికాక తప్పదని హెచ్చరించారు. సొంత నియోజకవర్గానికే నీళ్లిచ్చే చేతగాని దద్దమ్మ ఉత్తమ్ అని విమర్శించారు. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై రైతుల తిరుగుబాటు తప్పదన్నారు. కాంగ్రెసోళ్లు కుంచిత, కుళ్ళు తో కాళేశ్వరం కొట్టుకుపోవాలని కోరుకుంటున్నారన్నారు. కాళేశ్వరం కొట్టుకుపోయింది అని చెప్పి కాంగ్రెసోళ్లు ఓట్లు అడుక్కున్న దొంగలు అని అన్నారు. ఇప్పుడు అవన్నీ అబద్దాలు అని తెలిస్తే..జనాలు రాళ్లతో కొడతారని కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారన్నారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రను రైతులతో ఎండగట్టి రైతుల పక్షాన మరో పోరాటానికి కార్యచరణ కూడా రూపొందిస్తామని తెలిపారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద


వరంగల్ ఆగస్టు 7 (సాక్ష్యం న్యూస్ ) :
సంగెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం వరంగల్ కలెక్టర్ సత్య శారద అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని ఓపి , రిజిస్ట్రేషన్, ల్యాబ్, ఇన్ పేషెంట్, వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ పలు రికార్డులను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరం మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ, రక్త పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యాధికారి వంశీకృష్ణను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆస్పత్రిలోని అన్ని రూములోని ఆసుపత్రికి వచ్చిన



రోగులతో మాట్లాడి జబ్బు నయమైఎందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు, వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది ఇన్ పేషంట్స్ వారి గురించి వాకాబు చేశారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. గలుగు దాటిన మందులు ఉంచరాదని తెలిపారు. చిన్నపిల్లలకు అవసరమైన వ్యాధి నిరోధక మందిరం ముందుగానే నిల్వ ఉంచాలని సూచించారు. కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ సాంబశివరావు, వైద్య అధికారులు వంశీకృష్ణ, దేవేందర్, సిహెచ్ఓ చిన్నబాయి, పి.హెచ్.ఎన్ ఉపేంద్రమ్మ, హెచ్ఈఓ సత్యరాజ్, సూపర్వైజర్ లు ట్రాన్సిస్ అమ్మ, మేరీ, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు ఝాన్సీ తదితరులు ఉన్నారు.

## మైనార్టీ బాలికల వసతి గృహంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నారాయణఖేడ్ ఆగష్టు 07( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల మరియు కళాశాల వసతి గృహాన్ని గురువారం సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతులు, వంటశాల, రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని ప్రిన్సిపాల్ను ఆదేశించారు.



## ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) మృతి బీజేపీ పార్టీకి తీరని లోటు

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఆగష్టు7( సాక్ష్యం న్యూస్ ) :
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్(చిన్న ) అనారోగ్య కారణం వల్ల మృతి చెందారు. భారతీయ జనతా పార్టీ ఠాగూర్ రవీందర్ సింగ్ (చిన్న) భారతీయ జనతా పార్టీ కి చేసిన సేవలు మరువలేనివన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లకు లొంగకుండా భారతీయ జనతా పార్టీ



వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి రవీందర్ సింగ్(చిన్న) పార్థివ దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి,పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈసందర్భంగా రాణా ప్రతాఫ్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకులు జెండాను కంటికి రెప్పలా నర్సంపేటలో కాపాడిన ధైర్యశాలి ఠాగూర్ రవీందర్ సింగ్ (చిన్న) అని కొనియాడారు. పార్టీ ఇచ్చిన ఎన్నో కార్యక్రమాలలో యువకుల కంటే చురుగ్గా పాల్గొని వారి ధైర్య సాహసాలని ఆదర్శంగా తీసుకునేలా మరియు భారతీయ జనతా పార్టీ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయే విధంగా అటల్ బిహారీ వాజపేయితో నర్సంపేట లో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగుర వేయించిన గొప్ప నాయకుడు రవీందర్ సింగ్ (చిన్న) అని అన్నారు. రవీందర్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని, మరియు వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య,శీలం సత్యనారాయణ,రవీందర్ రెడ్డి, కుంభం కోమల్ రెడ్డి,పాదిళ్ల రామచందర్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బానోత్ రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, కాసుల నాగేంద్రబాబు,వరంగంటి రాజకుమార్, తప్పెట్ల సతీష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి, ధర్మానికి రక్షగా నిలుద్దాం

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వైభవంగా రక్షాబంధన్ ఉత్సవం

### నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనం దేశానికి ధర్మానికి రక్షగా నిలుద్దాం డాక్టర్ మోహనకృష్ణ భార్గవ

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు వెల్లివిరిసే విధంగా, సమాజం పట్ల, ధర్మం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేసే విధంగా గురువారం రోజున రక్షాబంధన్ ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో మహిళలు పాల్గొని పురుషులకు రక్షాబంధన నిర్వహించారు. సామూహికంగా మంగళహారతులు పట్టారు. అనంతరం తీపి మిఠాయి





పంచుకున్నారు. అనంతరం 'నేను మీకు రక్ష, మీరు నాకు రక్ష, మనందరం దేశానికి, ధర్మానికి, సమాజానికి రక్షణగా నిలుద్దాం' అంటూ సంకల్పం చేసారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సమాజమే మన కుటుంబంగా భావించి ప్రతీ స్త్రీలో మాతృమూర్తిని, సోదరిని చూసుకోవాలని తద్వారా పరస్పర అనుబంధం, విలువలతో కూడిన సమాజాన్ని నిర్మాణం చేయగలమని, మన బాధ్యత పెరుగుతుందని అన్నారు. లవ్ జీహాద్ వంటి కుట్రల్లో చిక్కకుండా మన ఆడపడుచులను కాపాడుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సమస్యల నివారణకు మనవంతు బాధ్యతగా కృషిచేయాలన్నారు. యువతలు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని, కట్టు బొట్టు మాట, గుడి బడి నుండే మార్పు మొదలవ్వాలని, అందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని కన్వీనర్ బొల్లు ఝాన్సీ, విశ్వహిందూ పరిషత్ మాతృ మండలి సభ్యులు గజ్జెల అలివేలు, జక్కా జ్యోతి, ఇందిర, మంజుల, కవిత, సుజాత, శ్రీవాణి తదితర మహిళలు పాల్గొనగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, బచ్చు బాలనారాయణ, కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, యెలసాని రాంబాబు, పట్టణ అధ్యక్షులు అంబటి బాలరాజు, ఉపాధ్యక్షులు తాడూరి సంతోష్ రాజ్, సుల్తాన్ శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుందారపు బైరునాథ్, రాజేశ్వర్ భార్గవ, పోచన్న, యాదగిరి రెడ్డి, భజరంగ్ దల్ అనిల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

### చేనేత కార్మికులకు విధిస్తున్న జియో ట్యాగ్ విధానాన్ని రద్దు చేయాలి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా పాలకుర్తి మండల, పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో పాలకుర్తి లోని గుడివాడ చౌరస్తా నుండి గురువారం రోజున రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ శ్రమకు తగిన ఆదాయం లేకపోయిన పద్మశాలి, చేనేత కార్మికులు చేనేత పరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్నారని వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వడ్డీలేని రుణాలు, ప్రోత్సాహకాలు అందించాలని అన్నారు,చేనేత కార్మికులకు విధిస్తున్న జియో ట్యాగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, జనగామ జిల్లా పోపా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య గురువారం రోజున మాట్లాడుతూ చేనేతలకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల లో నిరుపేద చేనేత కుటుంబాలకు




ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు,

ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కూరపాటి సుదర్శన్, మండల పూర్వ అధ్యక్షుడు దేవసాని కృపాకర్, తొర్రూరు గ్రామ పూర్వ ఎంపీటీసీ చిదిరాల ధనుంజయ, మండల బీజేపీ కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్ ,పెనుగొండ కిష్టయ్య, చిదురాల మార్కండేయ, చిలుకమారి సోమేశ్వర్, ఉప్పలయ్య, పెనుగొండ వెంకటేశ్వర్లు, కాటబత్తిని సోమన్న, వరప్రసాద్,ఈగ శ్రీను,చిలుకమారి శ్రీధర్, కూరపాటి ఉప్పలయ్య, పెనుగొండ సోమనాథం, మండల ఉపాధ్యక్షుడు పోగు చిరంజీవి, చిలుకమారి వెంకటేష్, శ్రీనివాస్, చిలుకమారి సోమనర్సయ్య, కూరపాటి సోమయ్య, చిదురాల జగన్నాథం, కూరపాటి శ్రీనివాస్, రాపోలు గట్టయ్య, రాపోలు రాంబాబు, లక్ష్మణ్, వైట్ల శ్రీహరి, రాజు, చిదురాల వెంకన్న, గూడెల్లి ఉపేందర్ ఎలిగేటి నరేందర్,గూడూరు అధ్యక్షుడు వైట్ల రామ్మూర్తి, ఈరెంటి అధ్యక్షుడు బిర్రు వెంకటేశ్వర్లు,చెన్నూరు అధ్యక్షుడు ఎనగందుల సత్తయ్య,వల్మిడి అధ్యక్షుడు భారత శ్రీనివాస్ మరియు పాలకుర్తి మండల,వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, పద్మశాలి కుల భాందవులు పాల్గొనడం జరిగింది.



## అతివేగంతో చెట్టును ఢీకొట్టిన కారు ఇద్దరూ మృతి

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.



మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కుల పంచాయతీ పరిధిలోని చాకరిమెట్ల సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేటకు చెందిన కొడకంచి బాలమణి, నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు కారులో నర్సాపూర్ నుండి శివ్వంపేట వైపు వెళుతున్నారు. ఈ క్రమంలోనే చాకరి మెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో కొడకంచి బాలమణి(70), డ్రైవర్ ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.



# విద్యార్థీ.. విజయీభవ!

పండగలు వస్తున్నాయంటే కొత్త దుస్తులు ఎంత మామూలో.. పరీక్షలు వస్తున్నాయంటే భయం, ఒత్తిడి, ఆందోళన అంతే సర్వ సాధారణం. మార్చి వస్తున్నదంటే నూటికి తొంభై మంది విద్యార్థుల్లో బెరుకు బయల్దేరుతుంది. పరీక్ష తేదీ దగ్గర పడుతున్న కొద్దీ వణుకు. నిద్ర పట్టదు, భోజనం సహించదు, బుర్ర నిండా పిచ్చి పిచ్చి ఆలోచనలు,మనసులో ఓటమి భయం. వీటన్నిటికీ ఒకే కారణం.. పరీక్షా సమయం. ఈ ఒత్తిడిని చిత్తు చేయడం ఎలాగో తెలుసుకుంటే విద్యార్థిదే విజయం.

పరీక్ష అనేది విద్యార్థికి ఓ పాజిటివ్ సవాల్. దాని గురించి నెగెటివ్‌గా ఆలోచిస్తే తీవ్రమైన సమస్య, కత్తి మీద సాము, ఏటికి ఎదురీదినంత కష్టం. పాజిటివ్‌గా ఆలోచిస్తే ఓ నిచ్చెన మెట్టు. చేయి పట్టుకొని ఒక్కొక్క మెట్టు ఎక్కించే మిత్రుడిలా కనిపిస్తుంది. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి తీసుకెళ్తుంది. అందుకే పరీక్షలను పాజిటివ్‌గానే తీసుకోవాలి, పాజిటివ్‌గానే ఎదుర్కోవాలి. ఆధునిక జీవితంలోని ప్రతి కోణంలో ఏదో ఒక రూపంలో ఎంతో కొంత ఒత్తిడి ఉండే తీరుతుంది. తట్టుకోవడం నేర్చుకోవాలి, పాజిటివ్‌గా మార్చుకునే ప్రయత్నం చేయాలి. మంచి మార్కులు రావేమో అన్న నెగెటివ్ థింకింగ్‌ను, మంచి మార్కులు తెచ్చుకోగలను అనే పాజిటివ్ ఆలోచనగా మార్చాలి.

కొంచెం ఒత్తిడి మంచిదే.. ఒత్తిడిని దెయ్యం లాగానో, భూతం లాగానో ఊహించుకోకూడదు. టీవీ ప్రకటనలో 'మరక మంచిదే' అన్నట్టు అలాగే ఒత్తిడి కూడా ఓ కోణంలో మంచిదే. విద్యార్థులు పరీక్షలు రాయటానికి, వారి సామర్థ్యాన్ని వెలికి తీయడానికి ఓ మోస్తరు ఒత్తిడి అవసరమే. దీన్ని యూ స్ట్రెస్ అంటారు. ఈ కొద్దిపాటి ఒత్తిడి కూడా లేకపోతే విద్యార్థుల్లో ప్రేరణ కలగదు. దీని మోతాదు మించితేనే సమస్య మొదలవుతుంది.

**రివిజన్ ఇలా..**

చదివింది బాగా గుర్తు పెట్టుకోవాలన్నా, పరీక్షల్లో విజయం సాధించాలన్నా రివిజన్ చాలా ముఖ్యం. చాలామంది విద్యార్థులు రివిజన్ అంటే అంతకుముందు చదివిన దాన్ని మళ్లీ చదవడం అనే పొరపాటు అభిప్రాయంతో ఉంటారు. రివిజన్ అంటే అసలు అర్థం, మెదడులో అప్పటికే నిల్వ ఉన్న సమాచారాన్ని దృశ్య రూపంలో గుర్తు తెచ్చుకోవడం. ఓ క్రమపద్ధతిలో రివిజన్ చేయడం ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. మొదటి రివిజన్ గంటలోపు, రెండో రివిజన్ 24 గంటల లోపు, మూడో రివిజన్ ఒక వారం లోపు, నాలుగో రివిజన్ నెల రోజుల లోపు చేస్తే ఆ సమాచారం అంతా లాంగ్ టర్మ్ మెమరీలోకి వెళ్తుంది. రాసేటప్పుడు చక్కగా గుర్తుకొస్తుంది.

**పరీక్ష ముందు రోజు..**

పరీక్షల ఒత్తిడి ఎదుర్కోవడానికి కొంత మానసిక సన్నద్ధత అవసరం. విద్యార్థికి ఏ లెక్కలో, ఫిజిక్స్, బయాలజీలో శత్రువులు కాదు. పరీక్షలంటే ఉండే భయమే అసలైన శత్రువు. కొన్ని నియమాలు పాటించడం ద్వారా ఆ భయాన్ని తరిమికొట్టొచ్చు.

శారీరకంగానూ, మానసికంగాను ఉత్సాహంగా ఉండాలంటే రోజూ 10 నిమిషాల వ్యాయామం తప్పనిసరి. జాకబ్సన్ రిలాక్సేషన్, డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజెస్, విజువలైజేషన్ మొదలైనవి ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపకరిస్తాయి. వీటిలో ఏదో ఒకటి సాధన చేయటం మంచిది.

పరీక్ష ముందురోజు ప్రశాంతంగా నిద్రపోయి శరీరాన్ని, మనసును రిలాక్స్ చేసుకోండి. రేపటి పరీక్షలు చక్కగా రాసినట్టు ఊహిస్తూ నిద్రలోకి జారుకోండి. మీ సబ్ కాన్షస్ మైండ్ మిమ్మల్ని పరీక్షకు సిద్ధం చేస్తుంది.

**పరీక్ష రోజు..**

పరీక్ష సమయంలో మితాహారం మంచిది. పరీక్షకు రెండు గంటల ముందు తక్కువ మోతాదులో తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోండి.

పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు అరటిపండు తినండి. మెదడుకు కావాల్సిన గ్లూకోజ్ అందుతుంది. పరీక్షకు 15 నిమిషాల ముందు బబుల్ గమ్ నమలండి. దీంతో మెదడు ఉత్తేజితమ వుతుంది. హాల్లోకి వెళ్లే ముందు బబుల్ గమ్ ఊసేయండి.

పరీక్షా కేంద్రానికి అరగంట ముందు చేరండి. కేంద్రం మొత్తం కలియ తిరగండి. ఇలా చేయడం ద్వారా ఆ ప్రదేశం కొత్తది అనే భావన మీ మనసు నుంచి పోతుంది. ధైర్యం పెరుగుతుంది.

**పరీక్ష హాలులో..**

పరీక్ష హాల్లో కూర్చున్న తర్వాత మనసు చలించకుండా స్థిరంగా ఉంచుకోండి. బొడ్డు కింది భాగంలో మీ సెంటర్ ఆఫ్ గ్రావిటీ ఉంటుంది, దానిపై అటెన్షన్ ఉంచండి. దీంతో శరీరానికి స్థిరత్వం వస్తుంది. మనసు కూడా స్థిరంగా ఉంటుంది.పరీక్ష హాలులో మీ చుట్టుపక్కల ఉన్నవారిని విచిత్ర వేషధారణలో ఊహించండి. వారి ముఖాలను ఫన్నీగా ఊహించుకోండి. మీలో మీరు నవ్వుకోండి. దీంతో మీ బాడీలో ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి, మనసును తేలిక పరుస్తాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి.ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే సునిశితంగా పరిశీలించండి. ఏ సమాధానం రాయడానికి ఎంత సమయం కావాలో ముందుగానే నిర్ణయించుకోండి. రాసిన సమాధానాలు చెక్ చేసుకోడానికి పది నిమిషాలు మిగిలేటట్టుగా ప్లాన్ చేసుకోండి. ప్రతి అరగంటకు ఓ నిమిషంపాటు విరామం తీసుకోండి. నెమ్మదిగా, బలంగా గాలి పీల్చి వదలటం ద్వారా మీ మెదడుకు ఆక్సిజన్‌ని అందించండి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మధ్య మధ్యలో కొంచెం మంచినీళ్లు తాగుతూ ఉండండి. మీ బాడీ డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది.

**పరీక్ష తర్వాత..**

పరీక్ష రాసిన తర్వాత హాల్ నుంచి బయటికి వచ్చి తోటి విద్యార్థులతో చర్చించడం మంచిది కాదు. మీరు రాసిన జవాబు తప్పు అని ఎవరైనా అంటే ఆత్మవిశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉంటుంది. దాని ప్రభావం మర్నాటి పరీక్షపై పడే ప్రమాదం ఉంటుంది. ఎవరితోనూ రాసిన పరీక్ష గురించి చర్చించవద్దు. అది ఏ విధంగానూ లాభం చేకూర్చదు. మరుసటి రోజు రాయాల్సిన పరీక్షపై ఫోకస్ చేయండి. ఒక సూర్య కిరణం ఏదీ సాధించలేదు. భూతద్దం వేల, లక్షల కిరణాలు ఏకం చేసి కాగితాన్ని కాల్చేయగలుగుతుంది. అదీ ఫోకస్‌కు ఉన్న శక్తి. ప్రతి విద్యార్థి అంతే ఫోకస్‌తో, తన భయాలను, అపోహలను బుగ్గి చేసి ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాల్లో అడుగుపెడితే విజేతగా నిలవడం ఖాయం. విద్యార్థీ.. జయీభవ.. విజయీభవ!

# అందాన్ని కాపాడుకుందాం!

వేసవి మొదలైంది. మండే ఎండ.. ముఖ సౌందర్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా.. చర్మానికి, జుట్టుకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుంది. అయితే, అందాన్ని కాపాడుకోవడానికి బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదనీ, ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేర్పులు చేసుకుంటే చాలని అంటున్నారు బ్యూటీషియన్లు.వేసవిలో శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. నీటిని ఎక్కువగా కోల్పోతుంది. ఫలితంగా.. చర్మం, జుట్టు నిర్జీవంగా మారుతాయి. పొడి చర్మం, చుండ్రు వంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఇలా కాకుండా ఉండాలంటే.. తగినన్ని నీళ్లు తాగాలి. అప్పుడే చర్మం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపుతుంది. జుట్టుకూ మేలుచేస్తుంది.ఎండలు, దాహం నుంచి ఉపశమనం పొందడానికి కూల్‌డ్రింక్స్‌ను ఎక్కువగా ఆశ్రయిస్తుంటారు. అంతేకాకుండా, చక్కెర కలిపిన ద్రవాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ.. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచేవే! ఫలితంగా, చర్మంపై ముడతలు ఏర్పడతాయి. అధిక చక్కెర.. జుట్టుకు చేటు చేస్తుంది. వెంట్రుకలను బలహీనపరుస్తుంది. చివరికి.. జుట్టు రాలే సమస్యను పెంచుతుంది. కాబట్టి.. వేసవిలో చక్కెరకు ఎంతదూరం ఉంటే.. అందానికి అంతమంచిది.

వేసవిలో చెమట రూపంలో శరీరం అధిక మొత్తంలో సోడియం కోల్పోతుందని కొందరు ఉప్పును ఎక్కువగా తీసుకుంటారు. ఇలా చేయడం.. ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదు. చర్మానికి, జుట్టుకు కూడా హానికరమే.ఇక జంక్ ఫుడ్ కూడా జుట్టుకు, చర్మానికి నష్టం చేకూరుస్తుంది. ఇందులో ఉండే అధిక క్యాలరీలు, చక్కెరలు, సంతృప్త కొవ్వులు.. ముఖ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. మొటిమలు, బ్లాక్ హెడ్స్ రావడానికి కారణం అవుతాయి. జుట్టునూ బలహీనపరుస్తాయి.కాఫీ, టీలాంటి కెఫిన్ ఉన్న పానీయాలు తీసుకున్నా.. చర్మం డీహైడ్రేట్ అవుతుంది. విటమిన్లు, ఖనిజాలు లోపిస్తే.. జుట్టు, చర్మానికి ముప్పు వాటిల్లుతుంది. చర్మంపై దద్దుర్లు ఏర్పడటంతోపాటు జుట్టు సహజత్వాన్ని కోల్పోతుంది. మానసిక, శారీరక ఒత్తిడి కూడా..

జుట్టు, చర్మం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యోగా, ధ్యానంతో ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పని వ్యాయామం.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. జుట్టు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.





# భవిష్యత్తుకు బంగారుబాట!

తరాలు మారుతున్న కొద్దీ.. పిల్లల పెంపకంలోనూ మార్పు వస్తున్నది. ఒకప్పుడు విలువలే.. తల్లిదండ్రుల తొలి ప్రాధాన్యంగా ఉండేది. ఆ తర్వాత కాలంలో.. చదువు, డబ్బుకు ప్రాధాన్యత పెరిగింది. అయితే, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో.. పిల్లలకు సమయం కేటాయించడమే కష్టమైపోతున్నది. వారికి ఉన్నత విలువలు.. ఆరోగ్యకరమైన అలవాట్లను నేర్పించడం గగనమే అవుతున్నది. ఫలితంగా.. వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతున్నది. అలా కావొద్దంటే.. వారికి బాల్యం నుంచే ఉన్నత విలువలను నేర్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే వారి భవిష్యత్తుకు బంగారు బాట పడుతుంది.చిన్న కుటుంబాలు, పెద్దల పర్యవేక్షణ లేకపోవడం.. నేటితరానికి శాపంగా పరిణమిస్తున్నాయి. చాలామంది పిల్లల్లో మంచి, మర్యాద లోపిస్తున్నది. ఈక్రమంలో వారికి పెద్దలతో ఎలా ప్రవర్తించాలో నేర్పాల్సిన అవసరం ఉంది. థాంక్యూ, సారీ, ప్లీజ్.. లాంటి మాటలను బాల్యం నుంచే అలవాటు చేయాలి. అవసరంలో 'డిమాండ్' కాకుండా.. 'రిక్వెస్ట్' చేసేలా పిల్లల్ని ప్రోత్సహించాలి. ఇలాంటి మంచి, మర్యాదలే.. పిల్లల సామాజిక నైపుణ్యాలను పెంచుతాయి. వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి.

పిల్లలకు బాల్యం నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి. అప్పుడే.. పెద్దయ్యాక ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా ఉంటారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా.. సులభంగా బయటపడతారు. పాకెట్ మనీని ఎలా వాడుకోవాలో నేర్పించాలి. ఖర్చులను ఎలా ప్లాన్ చేసుకోవాలో, డబ్బును ఎలా ఆదా చేసుకోవాలో చెప్పాలి. అంతేకాకుండా.. బ్యాంకు అకౌంట్‌ను నిర్వహించడం, చెక్కులు రాయడం, డిపాజిట్లు చేయడం వంటి బ్యాంకింగ్‌కు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలపై అవగాహన కల్పించాలి.

'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే సత్యాన్ని.. పెద్దలు గ్రహించి, పిల్లలకూ బోధించాలి. పొద్దెక్కేదాకా పడుకోకుండా.. తెల్లవారుజామునే నిద్ర లేవడం అలవాటుగా మార్చాలి. ఉదయం వ్యాయామం నుంచి మొదలుపెడితే.. పోషకాహారం తినడం, ఆరుబయట ఆటలాడటం, కంటి నిండా నిద్రపోవడం వరకూ.. అన్నీ ఆచరించేలా ప్రోత్సహించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లతోనే జీవితం ఆనందంగా సాగుతుందనే విషయాన్ని వారికి చెప్పాలి.

ప్రపంచాన్ని అరచేతిలో చూపిస్తున్న స్మార్ట్‌ఫోన్.. వారికి చెడు వ్యసనాలనూ పరిచయం చేస్తున్నది. అందుకే, ఎదిగే పిల్లల ఫోన్, కంప్యూటర్‌పై ఓ కన్నేసి ఉంచాలి. వారు ఏం చేస్తున్నారో.. ఏం చూస్తున్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. పిల్లలను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడానికి ముందు.. పెద్దలు మారాలి. ఏవైనా చెడు వ్యసనాలు ఉంటే వెంటనే మానేసి, పిల్లలకు ఆదర్శంగా నిలవాలి.

పిల్లల ముందే సిగరెట్లు, మద్యం తాగడం మానుకోవాలి. బాల్యం నుంచే బాధ్యతాయుతంగా ఉండటం నేర్పించాలి. డబ్బు విషయంలోనే కాదు.. అవసరం ఉన్నవారికి సహాయం చేయడం, ఉన్నదాన్ని ఇతరులతో పంచుకోవడం, చిన్నచిన్న ఇంటి పనులను చక్కబెట్టడం లాంటివి అలవాటు చేయాలి. ఇలాంటివి పిల్లల్లో మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి.

# జుట్టుకి అద్దం అతికించేద్దాం!

జడ వేసినా ముడి వేసినా విరబోసినా దానికంటూ ఓ స్టైల్ ఉంటుంది. మనం వేసుకునే దుస్తుల్ని బట్టి హెయిర్ స్టైల్ మారిపోతూ ఉంటుంది. పూలు మొదలు రాళ్ల బ్రూచ్‌ల దాకా సిగను ఎన్నో విధాలుగా సింగారిస్తాం. అందులోనూ ఎవరి మోడల్ వారిది. దేని ఆకర్షణ దానిది. అయితే జడ అలంకారంలో పూలు మినహాయిస్తే మిగిలినవి చేసేందుకు కాస్త శ్రమ అవసరం. సమయమూ పడుతుంది. మనం ఏ తరహా హెయిర్ స్టైల్ వేసినా దాన్ని చిటికెలో వావ్ అనిపించేలా చేసేందుకు 'మిర్రర్ హెయిర్ స్టిక్ ఆన్ యాక్సెసరీలు' వస్తున్నాయి.ఇవే జడను అలంకరించే అద్దాలు. డైమండ్, త్రికోణం, బొట్టులాంటి మోడళ్లతో పాటు గుండ్రంగా ఉండేవీ ఇందులో వస్తున్నాయి. జడ వేసుకోవడం పూర్తయ్యాక అచ్చం బొట్టు బిళ్లలను అతికించుకున్నట్టు వెనక ఉన్న స్టిక్కర్ తీసేసి వెంట్రుకల మీద అతికించుకోవడమే. సాధారణమైన అద్దాల తరహాలో ఉండేవాటితో పాటు బంగారు రంగులోవీ ఇందులో దొరుకుతున్నాయి. అలంకారం చిటికెలో అయిపోవాలి, కొత్తగానూ కనిపించాలి అనుకుంటే ఇదో మెరుపులాంటి ఐడియా. జుట్టును తళతళా మెరిపించే ప్రక్రియ!





# 70 ఏండ్ల.. పరుగు



సిరిసిల్లలో మరమగ్గాలు నిరంతరం పరిగెడుతూనే ఉంటాయి. పట్నం ముందుండే మానేరు వేగంగా పరుగులు తీస్తుంటుంది.అదే సిరిసిల్లలో అలుపెరగని పరుగులు తీస్తున్న ఓ పెద్దావిడా ఉంది! ఆమె పేరు టమాటం రామానుజమ్మ. బాల్యంలో సరదాగా మొదలైన ఆమె పరుగు వయసు పెరిగే కొద్దీ.. కొత్త శక్తి పుంజుకుంది. ఏ పోటీకి వెళ్లినా.. పతకం గెలుచుకునేంత వేగం అందుకుంది. ఏడు పదుల వయసులోనూ ఓటమెరుగని పరుగుల రాణిగా పేరు గడించిన రామానుజమ్మ కథ ఇది..ఈ రోజుల్లోనూ బడిలో పరుగు పందెం ఉందంటే పేర్లు ఇవ్వడానికి విద్యార్థులు తటపటాయిస్తారు. ఈ తరం ఆడపిల్లలు కూడా.. పరుగు మనకు సంబంధించిన క్రీడ కాదనుకుంటారు. కానీ, అరవై ఏండ్ల కిందట.. 'పరుగు పందెంలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవాళ్లు పేర్లు ఇవ్వండి' అనగానే రామానుజమ్మ టక్కున లేచి నిల్చునేది. పేరు ఇవ్వడంలోనే కాదు.. తన పేరును నిలబెట్టుకోవడంలోనూ అంతే ఉత్సాహం కనబరచేది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన రామానుజమ్మ తండ్రి చిన్నపాటి ప్రైవేట్ పాఠశాల నడిపేవాడు. ఆ రోజుల్లోనే ఆమె డిగ్రీ వరకు చదివింది. తర్వాత తండ్రి పాఠశాల బాధ్యతలు భుజానికెత్తుకుంది. చాలీచాలని జీతంతో బతుకు పందెంలో పరుగులు తీస్తూనే ఉంది.

**చిన్నప్పటి నుంచీ..:** చిన్నప్పటి నుంచీ రామానుజమ్మకు ఆటలంటే ఇష్టం. అందులోనూ పరుగంటే ప్రాణం. ఇంటి నుంచి బడికి, బడి నుంచి ఇంటికి తిన్నగా నడుచుకుంటూ వెళ్లడం చాలా అరుదుగా కనిపించేది. చిరుతలా పరుగులు తీసేది. బడిలో జరిగే పరుగు పందెంలో ఆమె బరిలో దిగితే, మిగతావాళ్లంతా రెండో స్థానం కోసమే పోటీపడేవారు. అంత మెరుపు వేగం ఆమె సొంతం. స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పాఠశాలలో జరిగే ఆటల పోటీల్లో రామానుజమ్మ తప్పకుండా ఉండాల్సిందే! ప్రైజు గెలవాల్సిందే!! మరోవైపు బయట ఎక్కడ పరుగు పోటీ ఉన్నా బడి ఎగ్గొట్టి మరీ అందులో పాల్గొనేది. గెలిచి తీరేది!! డిగ్రీ పూర్తయ్యాక.. తండ్రి నిర్వహిస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరింది. బడిలో పనిచేస్తూనే.. ఎక్కడ పరుగుల పోటీలు జరిగినా స్కూల్‌కు సెలవు పెట్టి వాటిలో పాల్గొనేది. ఆరోగ్యశాఖలో సూపర్‌వైజర్‌గా పనిచేసే భాషయ్యతో రామానుజమ్మ వివాహమైంది. పెండ్లి తర్వాత కూడా ఆమె తన పరుగు ఆపలేదు. భర్త కూడా ఆమెకు మద్దతుగా నిలిచాడు. మరింత పట్టుదలతో రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పాల్గొని సత్తా చాటిందామె.

**బరిలో దిగితే:** రామానుజమ్మ 1996లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పరుగుల పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించింది. అప్పటికి ఆమె వయసు సుమారు నలభై ఏండ్లు. 1997లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించిన ఏపీ అమెచ్యూర్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం గెలుపొందింది. 1998-99లో హైదరాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్‌లోనూ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నది. 2004, 2005లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి (100, 200 మీటర్ల) పోటీల్లోనూ రెండుసార్లు బంగారు పతకాలను గెలుపొందింది. 2007లో వరంగల్, 2012లో విశాఖపట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానంలో నిలిచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో భారత్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెంలో 70 ఏండ్ల విభాగంలో రెండు పతకాలు (800, 1500 మీటర్లు) సాధించింది. తాజాగా, కర్ణాటకలోని మంగళూరులో నిర్వహించిన సౌత్ ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ చాంపియన్‌షిప్ అంతర్జాతీయస్థాయి పోటీల్లో (800 మీటర్లు) పాల్గొని కాంస్య పతకం పొందింది. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పోటీలో (200 మీటర్ల) పాల్గొని తృతీయ స్థానంలో నిలిచి తెలంగాణ కీర్తిపతాకాన్ని ఎగరేసింది. ఏటా నిర్వహించే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలు దక్కించుకున్నది. మొత్తంగా 300 బంగారు, 250 వెండి, 50 కాంస్య పతకాలు సాధించింది.

**ఆరోగ్యమే మహాభాగ్యం:** 'చాలామందికి నాలుగు పదుల వయసు దాటగానే.. బీపీ, షుగర్ పలకరిస్తుంటాయి. మేమున్నామంటూ మోకాళ్ల నొప్పులు వచ్చేస్తాయి. పరుగును మించిన ఔషధం లేదు. నాకు ఏ బీపీ, షుగర్ లేదు. ఈ పరుగు నాకు పతకాలను మాత్రమే కాదు.. ఆరోగ్యాన్నీ అందించింది. సాత్విక ఆహారం మాత్రమే తీసుకుంటాను. ఉదయం అల్పాహారానికి బదులు వివిధ ఆకుల కషాయాలు తీసుకుంటాను. రాగులు, కొర్రలతో చేసిన పదార్థాలే తింటాను. మాంసాహారానికి దూరంగా ఉండటమే నా ఆరోగ్య రహస్యం' అంటున్నది రామానుజమ్మ. పరుగుతోపాటు జావెలిన్ త్రో, కరాటే, కర్రసాము, యోగా లాంటి పోటీల్లోనూ రామానుజమ్మ ప్రవీణురాలే. ఎన్నో పాఠశాలల్లో పిల్లలకు ఉచితంగా కరాటే, కర్రసాము, యోగాపై శిక్షణ ఇస్తున్నది. సిరిసిల్లవాసులంతా ఆమెను 'పరుగుల బామ్మా!' అని ఆప్యాయంగా పలకరిస్తారు.



# బెన్ స్టోక్స్‌పై సచిన్ టెండూల్కర్ ఆగ్రహం

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్ -సచిన్ ట్రోఫీలో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో బెన్ స్టోక్స్ ప్రవర్తించిన తీరును తప్పుబట్టాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీకి చేరువైన టీమిండియా ఆల్‌రౌండర్స్ వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను డ్రాకు అంగీకరించాలని బెన్ స్టోక్స్ ఒత్తిడి చేశాడు. దానికి అంగీకరించకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బెన్ స్టోక్స్ నోరు పారేసుకున్నాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తారా? అని హేళనగా మాట్లాడాడు. సెంచరీలు అనంతరం భారత్ డ్రాకు అంగీకరించినా.. జడేజాకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా స్టోక్స్ అసహనం వ్యక్తం చేశాడు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిన స్టోక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఘటన గురించి మాట్లాడిన సచిన్.. బెన్ స్టోక్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ముమ్మాటికి అతనిదే తప్పన్నాడు. 'వాషింగ్టన్ సుందర్, జడేజా సెంచరీలు సాధించారు. ఇందులో క్రీడా స్ఫూర్తికి విరద్ధంగా ప్రవర్తించడం ఏం ఉంది? ఈ ఇద్దరూ డ్రా కోసం గొప్ప పోరాటం చేశారు. ఇంగ్లండ్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నారు. అప్పటికీ సిరీస్ ఇంకా డిసైడ్ అవ్వలేదు. అలాంటి సమయంలో భారత ఆటగాళ్లు డ్రాకు ఎందుకు అంగీకరించాలి. ఇంగ్లండ్ ఆటగాళ్లకు వారు ఎందుకు విశ్రాంతి ఇవ్వాలి? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయాలనేది బెన్ స్టోక్స్ ఇష్టం. అది భారత్ సమస్య కాదు. నా వరకైతే జడేజా, సుందర్ చేసింది సరైనదే. వారు సెంచరీల కోసం కాకుండా డ్రా కోసం ఆడారు. ఆ పోరాటానికి ఫలితంగా శతకాలు దక్కాయి. వారు ఆరంభంలోనే ఔటై ఉంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిచేది కాదు. వారు బ్యాటింగ్‌కు వచ్చిన కొత్తలో హ్యారీ బ్రూక్ బౌలింగ్ చేయలేదు కదా..? ఇందుకు ఇంగ్లండ్ వద్ద సమాధానం ఉందా? ఈ విషయంలో భారత జట్టుకు 100 శాతం మద్దతు ఇస్తాను. అది గంభీర్, శుభ్‌మన్, జడేజా, వాషింగ్టన్ ఎవరైనా సరే.. వారికి నా మద్దతు ఉంటుంది. గత మ్యాచ్‌లో సుందర్ అద్భుతంగా ఆడాడు కదా? వేగంగా ఆడాల్సినప్పుడు ఆ బాధ్యతను పూర్తి చేశాడు.'అని సచిన్ ప్రశంసించాడు.

## టీమిండియాకు అదృష్టంగా మారిన ధృవ్ జురెల్

యువ జట్టుతో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా సిరీస్‌ను గెలవలేకపోయింది. కానీ వారి స్వంత గడ్డపై 2 మ్యాచ్‌ల్లో ఇంగ్లీష్ జట్టును ఓడించగలిగింది. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత జట్టు ఇంగ్లాండ్‌పై అద్భుతమైన ప్రదర్శన చేసింది. సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఓ ప్లేయర్‌కు ఆడే అవకాశం లభించడం టీమిండియా అదృష్టమని మరోసారి నిరూపితమైంది. టీమిండియా యొక్క ఆ అదృష్ట ఆటగాడి పేరు ధృవ్ జురెల్. తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో టీమిండియాలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న ధృవ్, టీమ్‌కే అదృష్టవంతుడిగా మారుతున్నాడు. జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఆశ్చర్యకరంగా.. భారత్ ఈ మ్యాచ్‌లన్నింటినీ గెలుచుకుంది. అంటే, ధ్రువ్ జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇంకా ఒక్క ఓటమి కూడా చవిచూడలేదు. నిజానికి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లను గెలిచిన రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఆల్డిన్ బాప్టిస్ట్ పేరు మీద ఉంది. బాప్టిస్ట్ తన టెస్ట్ కెరీర్‌లో వరుసగా 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే అన్నింటిలో టీమ్ గెలిపొందింది. అతను తన కెరీర్ చివరి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ యువ వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ కెరీర్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి టెస్ట్‌లోనే అతను తన బ్యాటింగ్, వికెట్ కీపింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.

# టీమిండియా విజయంపై బుమ్రా ఆనందం

అంతగా అనుభవం లేని యువ జట్టుతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా అద్భుతమైన ఫలితాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఐదు టెస్టుల సిరీస్ ను 2-2తో సమం చేసింది. తాజాగా ఈ విజయంపై భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆనందం వ్యక్తం చేశాడు. సుదీర్ఘమైన ఈ టెస్టు సిరీస్ ఎన్నో మధురానుభుతులను నింపిందని పేర్కొన్నాడు. చాలా కఠినమైన, పోటీతత్వంతో కూడిన ఈ సిరీస్ ద్వారా ఎంతో నేర్చుకున్నమాని సోషల్ మీడియా వేదిక ఇన్ స్టాగ్రామ్ లో పోస్టు చేశాడు. అనంతరం నెక్స్ ఏంటి..? అని సరదాగా అభిమానులను ప్రశ్నించాడు. చాలా మంది యువకులతో కూడిన టీమిండియాలో బుమ్రాతోపాటు కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు మాత్రమే అంతర్జాతీయ టెస్టుల్లో సుదీర్ఘ అనుభవం ఉండగా, మహ్మద్ సిరాజ్ కు కాస్త ఎక్స్ పిరీయిన్స్ ఉంది. అయినప్పటికీ, కఠినమైన ఇంగ్లాండ్ గడ్డపై ఆ జట్టును సవాలు చేసి, దాదాపు ప్రతి టెస్టులో ఇండియానే డామినేట్ చేసింది. ఆఖరుకు సిరీస్ ను కూడా ఎవరూ ఊహించని విధంగా 2-2తో సమం చేసింది. ఈ సిరీస్ లో ముందే చెప్పినట్లుగా బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడాడు. అయినప్పటికీ నాలుగో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా 14 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో రెండు ఫైఫర్ లు ఉండటం విశేషం. తను ఆడని రెండు టెస్టుల్లోనే టీమిండియా గెలుపొందడం విశేషం. మరోవైపు ఈ టూర్ గురించి భారత స్టార్ వికెట్ కీపర్



రిషభ్ పంత్ కూడా ఎమోషనల్ గా పోస్టు పెట్టాడు. ఈ టూర్ లో తాను చాలా పొందానని, మరిచి పోలేదని సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. కఠినమైన పరిస్థితులకు నిలబడి, జట్టు ప్రదర్శించిన పోరాట పటిమను చూసి తను గర్వ పడుతున్నానని పేర్కొన్నాడు. దేశానికి ప్రాతినిథ్యం వహించడం ఎంతో గర్వపడే విషయమని పంత్ చెప్పుకొచ్చాడు. జట్టు కోసం ఆటగాళ్లంతా ప్రాణం పెట్టి ఆడుతారని గుర్తు చేశాడు. ఈ టూర్ లో తమకు అండగా నిలిచిన సపోర్టు స్టాఫ్ కు , అభిమానులకు థాంక్స్ చెప్పాడు. తమ జట్టు చాలా ఆకలితో ఉందని, ఐకమత్యంతో మరింత క్రికెట్ ను ముందుకు తీసుకుపోవడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ, సిరీస్ కు సంబంధించి కొన్ని ఫొటోలను షేర్ చేశాడు. ఇక నాలుగో టెస్టు వరకు ఆడిన పంత్.. ఆ టెస్టులో పాదం గాయంతో దూరమయ్యాడు. అయినప్పటికీ ఆ టెస్టులో కీలక దశలో బ్యాటింగ్ చేసి, స్ఫూర్తి నింపాడు.

# ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ కు వాషింగ్టన్ సుందర్ ఎంపిక

ఇంగ్లాండ్ పర్యటనను టీమ్ఇండియా ఘనంగా ముగించింది. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను యువ భారత్ 2-2తో సమం చేసుకొని సగర్వంగా సత్తాచాటింది. ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదిరే బ్యాటింగ్‌తో జట్టును ముందుండి నడిపించగా, మిగతా సహచరుల నుంచి సహకారం లభించింది. ముఖ్యంగా సిరీస్‌లో ఓవల్ వేదికగా జరిగిన చివరి టెస్టులో టీమ్ఇండియా థ్రిల్లింగ్ విక్టరీ అందుకుంది. అయితే సిరీస్ ఆసాంతం టీమ్ఇండియ సమష్ఠి కృషితో రాణించింది. గిల్ 754 పరుగులతో సిరీస్‌లోనే టాప్ స్కోరర్ గా నిలువగా, ఓపెనర్ కేఎల్ రాహుల్ 532 పరుగులతో ఆకట్టుకున్నారు. ఇక సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా సత్తా చాటాడు. బ్యాటింగ్‌లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి రాణించాడు. రిషభ్ పంత్ 479 రన్స్ చేయగా, యంగ్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 411 విలువైన పరుగులు చేశాడు. బౌలింగ్‌లో మహ్మద్ సిరాజ్ 23 వికెట్లతో సత్తా చాటి, సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. అతడి తర్వాత భారత్‌లో జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ చెరో 14 వికెట్లతో ఆకట్టుకున్నారు. ఆకాశ్ దీప్ కూడా 13 వికెట్లతో మెరిశాడు. ఇలా జట్టులోని అందరూ రాణించి, టీమ్ఇండియాకు అత్యుత్తమ సిరీస్‌ల్లో ఒకటిగా ఈ పర్యటనను మలిచారు. అయితే సిరీస్‌లో ఆఖరి మ్యాచ్ అనంతరం టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో టీమ్ మేనేజ్‌మెంట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. ఈ సిరీస్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ప్లేయర్‌కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు' ఇచ్చింది. అయితే ఈ అవార్డు శుభ్‌మన్ గిల్ లేదా రాహుల్, జడేజా, పంత్, జైస్వాల్‌ను వరిస్తుందని అనుకుంటే మేనేజ్‌మెంట్ యువ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ ఎంపిక చేసింది. అతడికి సీనియర్ ప్లేయర్ రవీంద్ర జడేజా ఈ మెడల్ అందించాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్ లో ప్లేయర్లంతా చప్పట్లతో సుందర్‌ను ప్రశంసించారు. దీనిపై సుందర్ స్పందించాడు. ఇంగ్లాండ్ గడ్డపై వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఆడే అవకాశం దక్కడం గొప్ప అనుభూతి అని అన్నాడు. ఎప్పుడూ బాగా రాణించాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. అలాగే ఒక జట్టుగా, తాము రోజూ కొత్త ఎనర్జీతో ఆడినట్లు తెలిపాడు. ముఖ్యంగా ఫీల్డింగ్ పరంగానూ ఒకరికొకరు అండగా నిలిటినట్లు పేర్కన్నాడు. ఈ ప్రజెంటేషన్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో ఆడే అవకాశం సుందర్‌కు దక్కలేదు. కానీ, ఎడ్జ్‌బాస్టన్‌గా వేదిగకా జరిగిన రెండో మ్యాచ్‌లో సుందర్ బరిలోకి దిగాడు. అక్కడ్నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ అతడు ఎంపికయ్యాడు. ముఖ్యంగా మాంచెస్టర్ టెస్టులో జడేజాతో అద్భుతంగా భాగస్వామ్యం నిర్మించాడు. సూపర్ సెంచరీతో భారత్‌ను ఓటమి నుంచి తప్పించి, డ్రా చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. మొత్తం ఎనిమిది ఇన్నింగ్స్‌ల్లో 47.33 సగటుతో 284 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, ఓ హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఇక బౌలింగ్‌లోనూ ఏడు వికెట్లు పడగొట్టి రాణించాడు. ముఖ్యంగా లార్డ్స్ టెస్టులో తీసిన నాలుగు వికెట్లు అత్యంత కీలకం అయ్యాయి.



# భయంతోనే బ్యాటింగ్ చేశా: క్రిస్ వోక్స్

భారత్‌తో ఆఖరి టెస్ట్‌లో ఒక్క బంతి కూడా ఎదుర్కోకుండా తనను ఆ దేవుడే రక్షించాడని ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ తెలిపాడు. భయంతోనే బ్యాటింగ్ చేశానన్నాడు. ఓవల్ వేదికగా హోరాహోరీగా సాగిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ క్రిస్ వోక్స్ తీవ్రంగా గాయపడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో బౌండరీ లైన్‌పై బంతిని ఆపేందుకు డైవ్ చేసిన క్రిస్ వోక్స్ భుజానికి తీవ్ర గాయమైంది. దాంతో అతను ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయలేదు. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగుల కావాల్సి ఉండగా.. సిరాజ్ అద్భుత ప్రదర్శనతో జెమీ స్మిత, జెమీ ఓవర్టన్‌లను పెవిలియన్ చేర్చాడు. దాంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆఖరి వికెట్‌గా క్రిస్ వోక్స్ క్రీజులోకి రాగా.. గస్ అట్కిన్సన్ స్ట్రైక్ తీసుకున్నాడు. వోక్స్‌కు బ్యాటింగ్ రాకుండా జాగ్రత్త పడ్డాడు. మరోవైపు ఒంటి చేత్తోనే వోక్స్ క్రీజులో



పరుగులు తీసాడు. చివరకు అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి సిరాజ్ భారత విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినా.. గాయంతో బ్యాటింగ్‌కు దిగిన క్రిస్ వోక్స్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురిసింది. భారత ఆటగాళ్లు సైతం క్రిస్ వోక్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన క్రిస్ వోక్స్.. ఒక్క బంతి ఆడకుండా ఆ దేవుడే తనను రక్షించాడని తెలిపాడు. లేకుంటే గంటకు 140 కిలోమీటర్ల వేగంతో వచ్చే బంతులను ఒక్క చేత్తో ఎదుర్కోవడం తనకు కష్టమయ్యేదని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో మేం ఎంత పోరాడినా ఆశించిన ఫలితం దక్కలేదు. నేను బ్యాటింగ్ చేసే సమయంలో బంతిని ఎదుర్కోవాల్సి వస్తే, ఓవర్ పూర్తిగా ఆడాల్సిన పరిస్థితి ఏర్పడితే.. సింగిల్ లేదా, బౌండరీ కొట్టాల్సి వస్తే నా పరస్థితి ఏంది? అనే ఆందోళన కలిగింది. కానీ ఆ దేవుడు నన్నురక్షించాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో వచ్చే బౌన్సర్‌ను ఒంటి చేత్తో ఆడకుండా కాపాడాడు. నాకు స్ట్రైక్ వచ్చి ఉంటే కొన్ని బౌన్సర్లను ఎదుర్కోవాల్సి వచ్చేది. ఈ ఆందోళనలు బ్యాటర్‌ను మరింత నిస్సహాయంగా మారుస్తాయి.'అని క్రిస్ వోక్స్ చెప్పుకొచ్చాడు.

# రాజస్థాన్ రాయల్స్‌తో సంజూ శాంసన్ తెగదెంపులు

ఐపీఎల్ 2025 ముగిసినప్పటి నుంచి సంజూ శాంసన్ పేరు చర్చనీయాంశంగా మారింది. అతడు 2015 నుంచి రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ ప్లేయర్.. వచ్చే సీజన్‌లో కొత్త జెర్సీలో కనిపించనున్నాడి ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అతడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి చేరతాడని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు క్రిక్‌బజ్ నివేదించింది. దీంతో అతడికి, రాజస్థాన్‌కు మధ్య తీవ్రమైన విభేధాలు తలెత్తినట్లు స్పష్టమవుతోంది.ఐపీఎల్ 2025 సందర్భంగా రాజస్థాన్ రాయల్స్, సంజూ శాంసన్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి వచ్చిన తర్వాత 2015లో సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌లో చేరాడు. అప్పటి నుంచి ఇదే జట్టులో కొనసాగుతున్నాడు. టీనేజ్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చిన అతడు.. కెప్టెన్ అయ్యాడు. కానీ గత సీజన్‌లో మేనేజ్‌మంట్ తీరుపట్ల అతడు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓపెనింగ్ ప్లేస్ విషయంలోనూ వివాదాలు తలెత్తినట్లు సమాచారం. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్‌లు ఓపెనర్‌లుగా సెట్ కావడంతో సంజూ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. ఇదే అతడు ఆర్ట్ అయ్యేందుకు కారణమా అంటే స్పష్టత లేదు. ఇక హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సైతం అతడికి పొసగడం లేదని సమాచారం.కొన్ని రోజులుగా సంజూ శాంసన్.. సీఎస్కే మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంజూ ఫ్యామిలీ అయితే ఏకంగా వచ్చే సీజన్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడబోడని చెప్పేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనను రిలీజ్ చేయలని అతడు రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు తెలుస్తోంది.

అయితే ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు సంజూను రిటైన్ చేసుకుంది. 2027 సీజన్ వరకు ఈ ఒప్పందం కొనసాగుతోంది. ఒకవేళ అగ్రిమెంట్ బ్రేక్ చేయాలంటే ఫ్రాంచైజీ అంగీకారం తప్పనిసరి. సంజూనే జట్టును వీడాలని భావిస్తున్నందున.. ప్రస్తుతం ఉన్న అవకాశాలపై ఆ ఫ్రాంచైజీ దృష్టిసారించింది! ఇందులో భాగంగా సీఎస్కే సహా పలు ఇతర ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అయితే కేవలం వన్ వే ట్రేడ్ ద్వారా సంజూను ఇచ్చేందుకు రాజస్థాన్ ఆసక్తి చూపించడం లేదట. బదులుగా ఆటగాడిని రీప్లేస్ చేయాలని చూస్తోందట. అందుకే డీల్ ఆలస్యం అవుతోందని సమాచారం. మరి సంజూ విషయంలో రాజస్థాన్ రాయల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది.





# భారత్‌కు బుమ్రా ఎన్నో గొప్ప విజయాలను అందించాడు

## బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై ట్రోలింగ్ : హర్షా భోగ్లే

వరల్డ్ నెంబర్ వన్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ముఖ్యంగా అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు రెస్ట్ తీసుకోవడంపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి తోడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో భారత్ రెండు ఓడిపోయింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. బుమ్రా రెస్ట్ తీసుకున్న రెండు టెస్టుల్లోనూ టీమిండియా విజయం సాధించింది. ఇదే విషయమై సోషల్ మీడియాలో కొందరు బుమ్రాని టార్గెట్ చేస్తూ వచ్చారు. దాంతో కామెంటేటర్ హర్షా భోగ్లే నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ పేసర్లలో బుమ్రా ఒకడని, ఇలాంటి విమర్శలు అన్నీ దాటుకుని వచ్చాడని హర్షా గుర్తు చేశాడు. అలాంటి ఆటగాడిని ట్రోల్ చేయడం అంటే అజ్ఞానమే అంటూ గట్టిగా వాయించేశాడు. అభినందించకపోయినా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నాడు."నిజంగా? బుమ్రాని ట్రోల్ చేస్తున్నావా? నువ్వు వాళ్లల్లో ఒకడివి కాకపోతే మంచిదే. అయితే వాళ్లలో ఒకడివే అయితే.. బుమ్రా అవడానికి ఎంత కష్టాన్ని, త్యాగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందో నీకు ఎలాంటి అవగాహన లేదని చెప్పొచ్చు. ఇంకా.. అతను ఎంత గొప్ప మ్యాచ్ విన్నరో నీకు అర్థం కానట్టే. అతను భారతదేశానికి అత్యుత్తమ విజయాలు అందించిన బౌలర్లలో ఒకడు. నిజానికి మిగతా బౌలర్ల కన్నా దాదాపు ఎక్కువ ఓవర్లే వేశాడు" అంటూ ఎక్స్ వేదికగా హర్షా భోగ్లే పోస్ట్ చేశాడు.హర్షా భోగ్లే పోస్ట్ కింద ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చాడు. మేమేమీ ట్రోల్ చేయడం లేదు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నాము. అది కూడా తప్పనే అంటారా? అని ప్రశ్నించాడు. దానికి హర్షా రిప్లయ్ ఇస్తూ.. 'కాదు, అది మంచిదే. అయితే గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. ప్రతీ శరీరం వేరుగా ఉంటుంది. అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం చూపలేము కదా' అని రిప్లయ్ ఇచ్చాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్‌లలో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు వేసిన బుమ్రా 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ - ఇండియా సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ 23 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలవగా.. జోష్ టంగ్ 19 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బెన్ స్టోక్స్ 17 వికెట్లు పడగొట్టగా, ఆ తర్వాత బుమ్రా 14 వికెట్లతో నిలిచాడు.

## 'కరవాలి' నుంచి 'మవీర ఆగమనం' అంటూ రాజ్ బి శెట్టి పాత్రను పరిచయం చేసిన టీం

స్వాతి ముత్తిన మాలే హానియే, టోబీ చిత్రాల అద్భుతమైన విజయం తర్వాత, కన్నడ స్టార్ రాజ్ బి శెట్టి మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోబోతోన్నారు. దర్శకుడు గురుదత్ గనిగ 'కరవాలి' అంటూ కర్ణాటక తీరప్రాంత ప్రకృతి దృశ్యాలను తెరపైకి తీసుకు రాబోతోన్నారు. విజువల్ వండర్‌గా రాబోతోన్న ఈ 'కరవాలి' చిత్రంలో ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తుండగా.. రాజ్ బి. శెట్టి మవీర అనే పాత్రలో కనిపించ బోతోన్నారు. ఇప్పటికే 'కరవాలి' నుంచి వచ్చిన పోస్టర్, గ్లింప్స్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

ఇక ఇప్పుడు ఓ శక్తివంతమైన పాత్రలో రాజ్ బి శెట్టి కనిపిస్తుం డటంతో ఈ ప్రాజెక్ట్ మీద మరింత హైప్ పెరిగినట్టు అయింది. ఈ మేరకు విడుదల చేసిన గ్లింప్స్‌లో కథను చెప్పీ చెప్పనట్టుగా చూపించారు. కానీ రాజ్ బి శెట్టి మాత్రం ఓ సూపర్ మెన్ తరహా పాత్రను పోషిస్తున్న ట్టుగా కనిపిస్తోంది. రెండు గంభీరమైన గేదెల పక్కన నిలబడి ఉన్న తీరు, చేతిలోని ఆ కాగడ చూస్తుంటే భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు కూడా ఉన్నాయనిపి స్తోంది.

ఈ మేరకు దర్శకుడు గురుదత్ గనిగ మాట్లాడుతూ.. 'మేము సినిమా కథ రాసినప్పుడు,



తీస్తున్నప్పుడు కూడా ఈ పాత్రను ఎవరు పోషిస్తారో తెలియదు. మొదటి టీజర్ విడుదల చేసిన తర్వాత అనూహ్యమైన స్పందన వచ్చింది. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను మరింత గొప్పగా తీయాలని అనుకున్నాం. ఈ పాత్ర కోసం మేం చాలా మంది నటులను ప్రయత్నించాం. ఎవ్వరూ ముందుకు రాలేదు. ఈ సినిమా తీరప్రాంత ఆచారాల నేపథ్యంలో రానుంది. ఈ పాత్ర గొప్పదనాన్ని అర్థం చేసుకునే నటుడే కావాలని మేం కోరుకున్నాం.

నేను రాజ్‌ను కలిసి కథను వివరించాను. కానీ అతను అనేక కమిట్‌మెంట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నాడు. వాటిలో 'సో నుండి సు' అనే సినిమా కూడా ఉంది. అయినా సరే నేను ఆయన్ను వదల్లేదు. ఐదు సమావేశాల తర్వాత అతను 'మీకు అభ్యంతరం లేకపోతే, మీరు చిత్రీకరించిన కొన్ని భాగాలను నేను చూడవచ్చా?' అని అడిగారు. నేను అందుకు అంగీకరించాను. ఆయన వారికి ఆ పాత్ర నచ్చింది, కానీ ఫుటేజ్ చూసిన తర్వాత వెంటనే ఒప్పుకున్నారు. చివరకు ఆయన మవీర అనే పాత్రకు ప్రాణం పోశారు' అని అన్నారు.

కర్ణాటక తీరప్రాంతంలో విస్తృతంగా చిత్రీకరించబడిన కరవాలి.. మనుగడ, విధేయత, మనిషి స్వభావం వంటి అంశాలతో తెరకెక్కించాం. "జంతువు vs మానవుడు" అనే ట్యాగ్‌లైన్ సినిమా భావోద్వేగ, సాంస్కృతిక అంశాలను ప్రతిబింబిస్తుంది. ప్రజ్వల్ మరియు రాజ్‌లతో పాటు ఈ చిత్రంలో మిత్రా, రమేష్ ఇందిరా, సంపద ప్రధాన పాత్రలో నటించారు. VK ఫిల్మ్ అసోసియేషన్, గనిగా ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సచిన్ బస్రూర్ సంగీతం, అభిమన్యు సదానందన్ సినిమాటోగ్రఫీ అందించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ చివర దశల్లో ఉన్న ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేయబోతోన్నారు.

## "హ్యాపీ జర్నీ" మూవీ నుండి వందేమాతరం సాంగ్ విడుదల

ఫ్యూచర్ బ్రైట్ ఫిలిమ్స్ పతాకంపై హరిప్రసాద్ కోనే, ఇషాని గోష్ హీరో హీరోయిన్లుగా చైతన్య కొండా దర్శకత్వంలో గంగాధర్ పెద్ద కొండ నిర్మించిన ఎమోషనల్ ఎంటర్టైనర్ ' హ్యాపీ జర్నీ'. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ కోసం కార్యక్రమాలు జరుపు కుంటుంది. కాగా ఈ చిత్రంలోని "వందేమాతరం" సాంగ్ ని చిత్ర యూనిట్ ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గంగాధర్ పెద్ద కొండ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని తెలుగు హిందీ భాషల్లో నిర్మిస్తున్నాము. దేశభక్తి నేపథ్యంలో సాగే వెరైటీ కథ ఇది. ఈ చిత్రంలోని వందేమాతరం పాటను ప్రేక్షకుల ఆదరణ చూస్తుంటే ఆనందంగా ఉంది. ఓ మంచి చిత్రంతో ప్రేక్షకులు ముందుకు రానున్నాం. తెలుగు ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాము. అని అన్నారు. అలాగే డైరెక్టర్ చైతన్య కొండ మాట్లాడుతూ ఇలాంటి సినిమాలు ఎప్పుడో ఒకసారి వస్తుంటాయి నా చిన్నప్పుడు మేజర్ చంద్రకాంత్ సినిమా చూశాను నేను ఇండస్ట్రీకి వచ్చాక ఖడ్గం సినిమా చూశాను అంత బలమైన ఎమోషన్స్ తో ఈ సినిమా చేశాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు



## యమలీల, ఘటోత్కచుడులా తరహాలో ఆడియన్స్‌ను థ్రిల్ ఫీలయ్యే సినిమా 'బకాసుర రెస్టారెంట్: దర్శకుడు ఎస్‌జే శివ

"'బకాసుర రెస్టారెంట్' అనేది ఇదొక కొత్తజానర్‌తో పాటు కమర్షియల్ ఎక్స్‌పర్‌మెంట్. ఇంతకు ముందు వచ్చిన యమలీల, ఘటోత్కచుడులా ఆడియన్స్ థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే కథ ఇది. ఇలాంటి కొత్త కథలనే జనాలు ఆదరిస్తారనే నమ్మకం వుంది. మన జీవితంలోకి ఓ తిండిబోతు దెయ్యం వస్తే ఆ తిప్పలు ఎలా ఉంటాయి అనేది కథ. సినిమా మొత్తం కంప్లీట్ ప్యాకేజీలా ఉంటుంది. హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ ఉంటాయి' అంటున్నారు దర్శకుడు ఎస్‌జే శివ. ఆయన దర్శకత్వంలో కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమౌతుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఎస్‌జే శివతో జరిపిన ఇంటర్వ్యూ ఇది.

**బకాసుర రెస్టారెంట్ ఎలాంటి కథాంశం ?**

బకాసుర ఎంటర్‌టైన్‌మెంట్ అనేది ఒక హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్. ఇప్పటి వరకు తెలుగులో చాలా జోనర్‌లు వచ్చాయి. ఇదొక కొత్త జోనర్. మా సినిమాతోనే ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఇదొక తిండిబోతు కథ. దానిని నుంచి వచ్చే కామెడీ కాబట్టి హంగర్ కామెడీ అంటున్నాం. ఫైనల్‌గా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడమే మా లక్ష్యం.

**ఈ సినిమాలో హీరోగా కమెడియన్ ప్రవీణ్‌ను తీసుకోవడానికి కారణం ఏమిటి?**

మొదట వేరే హీరోలతో డిస్కస్ చేశాం. కానీ అందరూ సోలో హీరో కథలైతే చేస్తాం అన్నారు. కానీ ఈ కథ అలాంటిది కాదు. ఆ సమయంలోనే ప్రవీణ్ కూడా హీరోగా ఇంట్రడ్యూస్ అయ్యే ప్లానింగ్‌లో వున్నాడని తెలిసి ఆయన్నీ కలిశాం.ఐదుగురు బ్యాచిలర్స్ మధ్య జరిగే కామెడీ కథ ఇది. ఇక ఈ కథ వినగానే ప్రవీణ్ ఈ సినిమాకు కథే హీరో.. తప్పకుండా మనం చేద్దాం అన్నాడు.

**మీ నేపథ్యం ఏమిటి?**

నేను లండన్‌లో ఇంటర్నేషన్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పూర్తిచేశాను. విరూపాక్ష చిత్రానికి అసిస్టెంట్ దర్శకుడిగా పనిచేశాను. ఇక గతంలో మా నాన్న గారు కొన్ని సినిమాలు నిర్మించారు. ఆయన కోరిక, ఆయన కల తీర్చడం కోసమే నేను దర్శకుడిగా, మా అన్నయ్య నిర్మాతగా మారాడు.

**ఇది బకాసుర రెస్టారెంట్‌లో జరిగే కథనా?**

రెస్టారెంట్ పెట్టడమే కథ. రెస్టారెంట్ పెట్టాలని కలలు కనే ఓ యువకుడి కథ ఇది. ఈ అంశానికి హారర్, థ్రిల్లింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ అంశాలు జోడించాం. ఇదొక క్లీన్ కామెడీ.. అందరూ ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ చిత్రమిది.

**ఇదొక కొత్త జానర్.. ఎక్స్‌పెరిమెంట్ అనుకోవచ్చా?**

నిజమే ఇదొక కొత్తజానర్‌తో పాటు కమర్షియల్ ఎక్స్‌పర్‌మెంట్ అనుకోవచ్చు. ఇంతకు ముందు వచ్చిన యమలీల, ఘటోత్కచుడులా ఆడియన్స్ థ్రిల్లింగ్‌గా ఫీలయ్యే కథ ఇది. ఇలాంటి కొత్త కథలనే జనాలు ఆదరిస్తారనే నమ్మకం వుంది. మన జీవితంలోకి ఓ తిండిబోతు దెయ్యం వస్తే ఆ తిప్పలు ఎలా ఉంటాయి అనేది కథ. సినిమా మొత్తం కంప్లీట్ ప్యాకేజీలా ఉంటుంది. హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ ఉంటాయి.

**ఈ సినిమాను దిల్‌రాజు గారు పంపిణీ చేస్తున్నారని తెలిసింది?**

అవును. శిరీష్ గారు సినిమా చూసి మెచ్చుకున్నారు. ఈ సినిమా కథ గురించి ఆయన మాతో గంటసేపు డిస్కషన్ చేశాడు. ఎస్వీసీ లాంటి గొప్ప సంస్థ ఈ సినిమాను విడుదల చేయడం ఆనందంగా ఉంది

**కొత్తకథతో, స్టార్స్ లేకుండా ఇంత బడ్జెట్ అవసరమా? అనే వారికి మీ సమాధానం?**

కథను నమ్మి ఈ సినిమాను చేశాం. పెద్ద హీరోలను పెట్టిన రిటర్న్స్ వస్తాయని గ్యారంటీగా చెప్పలేని రోజులివి. పెద్ద హీరోకు ఇవ్వాల్సిన పారితోషికం మేము మేకింగ్‌లో పెట్టాం. క్వాలిటీగా సినిమా తీశాం. కంటెంట్ బాగుంటే సినిమాలు సూపర్‌హిట్ అవుతాయని ఎన్నో సినిమాలు ప్రూవ్ చేశాయి.

**ఈ సినిమా కథకు ఎవరూ కనెక్ట్ అవుతారు?**

ముఖ్యంగా అందరికి తమ బ్యాచ్‌లర్ లైఫ్ గుర్తొస్తుంది. ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ పాత్రలో బకాసురగా కనిపిస్తాడు.

**మీ తొలి సినిమా అనుభవం ఎలా ఉంది?**

సినిమా తీయడం చాలా టఫ్.. ఇక్కడ సినిమా బిజినెస్‌లో ఎవరైనా కథ ఏమిటి? ఎలా ఉండబోతుంది? అని అడగటం లేదు. ప్యాడింగ్ ఎవరు? ఎంత పెట్టారు? ఎంత ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు అని అడుగుతున్నారు. సినిమా అనేది ఎంటర్‌టైన్‌మెంట్ కానీ దాని గురించి తప్ప అన్నీ అడుగుతు న్నారు.

**భవిష్యత్‌లో ఎలాంటి సినిమాలను తీస్తారు?**

నాకు విఠలాచార్య లాంటి సినిమాలు అంటే ఇష్టం. ఆ తరహా కథలతో సినిమాలు తీయాలని వుంది. ప్రస్తుతం నా దగ్గర ఓ ఫ్యాక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కథ ఉంది. ఇలాంటి బ్యాక్‌డ్రాప్‌లో తెలుగు ఆడియన్స్ సినిమా చూసి చాలా గ్యాప్ వచ్చింది.

**మీ తదుపరి చిత్రం కూడా మీ బ్యానర్‌లోనే చేస్తారం?**


మా ఎస్‌జే బ్యానర్‌లో కొత్త దర్శకులకు మాత్రమే అవకాశం. సో.. నా తదుపరి చిత్రం ఇందులో ఉండదు. ఈ బ్యానర్‌లో వరుసగా సినిమాలు చేస్తాం.

**బకాసుర రెస్టారెంట్ పార్ట్-2 ఉంటుందా?**

లేదు. ఎందుకంటే బకాసుర పాత్ర, ఆ ఎమోషన్ ఈ పార్ట్‌లోనే ఎండ్ అవుతుంది.


**దర్శకుడిగా మీ లక్ష్యం ఏమిటి?**

చాలా తక్కువ వర్కింగ్‌డేస్‌లో సినిమాలు చేయడం అంటే ఇష్టం. ఈ విషయంలో పూరీ గారు నాకు ఆదర్శం. ఈ రోజుల్లో నిర్మాత డబ్బు విరాళంగా మారిపోతుందనేది నా ఫీలింగ్. అలా కాకుండా ఆ డబ్బును ప్రాపర్‌గా ఖర్చు పెట్టాలి. అప్పుడూ అందరూ బాగుంటారు. మా బకాసుర రెస్లారెంట్ ఐదు కోట్ల రూపాయాలతో తీసిన 12 కోట్ల రూపాయాల అవుట్‌పుట్ కనిపిస్తుంది.



## బకాసుర రెస్టారెంట్ ఎంటర్‌టైన్ చేస్తూనే అందరి హృదయాలను హత్తుకుంటుంది: నటుడు ప్రవీణ్

వైవిధ్యమైన పాత్రలతో.. విభిన్న చిత్రాలతో కమెడియన్‌గా, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రవీణ్. ఆయన తొలిసారిగా హీరోగా నటిస్తున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ రకాల అంశాల మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎస్‌జే శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ నెల 8న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా నటుడు ప్రవీణ్‌తో జరిపిన ఇంటర్వ్యూ ఇది..



**'బకాసుర రెస్టారెంట్ ఎలాంటి కథ?**

ఈ సినిమా ఐదు పాత్రలతో నడుస్తుంది. ఇందులో కథను నడిపించే పరమేష్ అనే పాత్రలో నేను కనిపిస్తాను. నా పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రకు ఉండే ఓ యాంబిషన్ ఎలా ఫుల్‌ఫిల్ అయ్యింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది.

**మీ పాత్ర చుట్టే కథ నడవడం, మీరు హీరోగా నటించడం వల్ల ఏమైనా ప్రెజర్‌గా ఫీలవుతున్నారా?**

నిజం చెప్పాలంటే ఇది కొంచెం బరువే. పర్‌ఫార్మెన్స్ వైజ్ నాది రెగ్యులర్ పాత్ర కాదు. కథలో హారర్, థ్రిల్లర్, మైథాలజీ ఇలా అన్నీ మిక్స్ అయ్యాయి. ఐదు పాత్రలున్న కథను నడిపించే పాత్ర కావడంతో కాస్త టెన్షన్‌గానే ఉంది. అయితే సినిమాను దర్శకుడు ఎంతో క్లారిటీగా తెరకెక్కించాడు. అయితే సినిమాను మంచి ప్రమోషన్‌తో బయటికి తీసుకరావాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ విషయంలో నాకు సినీ పరిశ్రమలోని అందరూ సహకరి స్తున్నారు.

**అంటే ఈ సినిమాలో మీ పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందా?**

ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రలో ఎమోషన్‌ను పండించడమే నాకు చాలెంజింగ్‌గా అనిపించింది. ఓ పెయిన్‌ఫుల్ ఎమోషన్‌తోనే ఈ కథ ఎండ్ అవుతుంది.

**తిండిబోతు దెయ్యం మిమ్ములను ఇబ్బంది పెడుతుందా?**

ఇదొక కాన్సెప్ట్ కథ. ఆ తిండిబోతు దెయ్యం పెట్టే ఇబ్బంది చాలా ఎంటర్‌టైనింగ్‌గా.. ఎమోషన్‌ల్‌గా ఉంటుంది.

**బడ్జెట్ విషయంలో మీరు ఏమైనా సలహాలు ఇచ్చారా?**

అనుకున్న బడ్జెట్ కంటే కొంచెం ఎక్కువైనా అవుట్‌పుట్ చాలా సంతృప్తిగా ఉంది. సినిమా ప్రతి ఒక్కరికి తప్పకుండా నచ్చుతుంది.

**కమెడియన్‌గా హీరోగా మారితే కమెడియన్‌గా అవకాశాలు తగ్గిపోతాయోనని అంటుంటారు?**

అలాంటిదేమీ లేదు. అసలు నేను హీరోగా ఫీలయితే అలాంటి ఫీలింగ్ అందరిలో వస్తుంది. నేను ఓ చిత్రంలో లీడ్ రోల్ చేస్తున్నాననే భావనలో మాత్రమే ఉన్నాను .ప్రస్తుతం నేను విశ్వంభర, ఉస్తాద్ భగత్ సింగ్, మాస్ జాతర, లెనిన్, ఆకాశంలో ఓ తార చిత్రాలతో బిజీగా ఉన్నాను. నాకు దర్శకుడి ఎలాంటి పాత్రను ఇచ్చినా నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

**దిల్ రాజు గారు ఈ సినిమాను పంపిణీ చేస్తున్నారని తెలిసింది?**

శిరీష్ గారు సినిమా చూసి మంచి కథను ఎంచుకున్నారు అన్నారు. సినిమా ఆయనకు బాగా నచ్చింది. అందుకే ఎస్వీసీ ద్వారా విడుదల చేస్తున్నాం.

**ఈ సినిమాలో ఉండే స్పెషాలిటీ ఏమిటి?**

ముఖ్యంగా పతాక సన్నివేశాలు చాలా ఎమోషనల్‌గా ఉంటాయి. మన జీవితంలోకి వచ్చిన మంచి స్నేహితుడు అనివార్యా కారణాల వల్ల వెళ్లిపోవాల్సి వస్తే మనలో ఓ పెయిన్ ఉంటుంది. ఈ కైండ్ ఆఫ్ ఎమోషన్ ఈ సినిమాలో కూడా ఉంటుంది. ఇది అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

**సినిమాలో లీడ్ రోల్ చేయడం ప్లెజర్‌గా ఫీలవుతున్నారా? లేక ప్రెజర్‌గా ఉందా?**

వర్క్‌లో ఉన్న ప్రెజర్‌ని ప్లెజర్‌గా మార్చుకోవడమే నాకు తెలిసింది. ఏ సినిమాకైనా కష్టం ఉంటుంది.

**భవిష్యత్‌లో మళ్లీ ఎలాంటి సినిమాల్లో లీడ్ రోల్స్ చేస్తారు?**

అన్ని పాత్రలు చేస్తాను. కానీ లీడ్ రోల్ మాత్రం ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ చేయాలని వుంది. ఎందుకంటే కమెడియన్‌గా ఇమేజ్ ఉన్న మేము. లీడ్ రోల్ చేస్తే మోర్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తారు. ఆ తరహాలోనే సినిమాలు చేస్తాను.

**ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి బయటికి వచ్చే ఆడియన్స్‌కు కలిగే ఫీలింగ్ ఏమిటి?**

థియేటర్‌లో మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఎంజాయ్ చేసి... పతాక సన్నివేశాలు చూసిన తరువాత ఓ మంచి ఎమోషన్‌తో.. కాసేపు అదే ఫీల్‌లో థియేటర్ నుంచి బయటికొస్తాడు.

## "లిటిల్ హార్ట్స్" మూవీ చూస్తూ కుర్చీల్లోంచి కిందపడేంతలా నవ్వుకుంటారు

**- 'రాజా గాడికి' సాంగ్ లాంచ్ లో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్. సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న సినిమా**

"90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీ పేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90s మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరిం చారు. ఈ సినిమా కంటెంట్



నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ చిత్రం నుంచి రాజా గాడికి సాంగ్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమాకు వేదికైన ఈటీవీ విన్ వారికి థ్యాంక్స్. అలాగే మా మూవీని థియేట్రికల్ రిలీజ్ కు వంశీ నందిపాటి, బన్నీ వాస్ గారు తీసుకొస్తుండటం హ్యాపీగా ఉంది. ఆదిత్య హాసన్ అన్న మరో మంచి మూవీ ప్రొడ్యూస్ చేశారు. మౌళి, నా ఫ్రెండ్, అతను హీరోగా నేను మ్యూజిక్ చేస్తానని అనుకోలేదు. శివానీ కూడా నాకు ఫ్రెండ్. మా అందరి కాంబోలో మూవీ రావడం సంతోషంగా ఉంది. అన్నారు.

హీరోయిన్ శివానీ నాగరం మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమాకు సపోర్ట్ చేసేందుకు వచ్చిన మీ అందరికీ థ్యాంక్స్. నేను అంబాజీ పేట మ్యారేజి బ్యాండు మూవీ తర్వాత ఏడాది పాటు మంచి సబ్జెక్ట్ కోసం వెయిట్ చేశారు. నేను వెయిట్ చేసిన మంచి జోష్ ఉన్న క్యారెక్టర్ దొరికింది. ఈ సినిమాలో మౌళితో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఆదిత్య హాసన్ గారికి "లిటిల్ హార్ట్స్" మరో మంచి సక్సెస్ ఫుల్ మూవీ అవుతుంది. మా మూవీని థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నందుకు వంశీ గారికి, బన్నీ వాస్ గారికి థ్యాంక్స్. ఈ పాటను మీరు బాగా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

డైరెక్టర్ సాయి మార్తండ్ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" కథను ఫస్ట్ మౌళి నమ్మాడు. మౌళి మీద నమ్మకంతో ఆదిత్య హాసన్ గారు నమ్మారు. అలా ఈ ప్రాజెక్ట్ కు దర్శకుడిగా మారాను. ఈ చిత్రానికి పనిచేసే అవకాశం ఇచ్చిన ఈటీవీ విన్ వారికి థ్యాంక్స్ చెబుతున్నా. మా మూవీని వంశీ, బన్నీ వాస్ గారు థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. అన్నారు.

హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" చాలా ఎంటర్ టైనింగ్ గా ఎగ్జైటింగ్ గా ఉండే మూవీ. ఈ చిత్రాన్ని థియేటర్స్ లోకి తీసుకొస్తున్నందుకు వంశీ, బన్నీ వాస్ గారికి థ్యాంక్స్. వాళ్లు సినిమా తీసుకోవడమే కాదు మూవీలో ఏమేం నచ్చాయో మమ్మల్ని పిలిచి మరీ చెప్పారు. అంత ప్యాషన్ ఉంది కాబట్టే సక్సెస్ ఫుల్ మూవీస్ చేయగలుగుతున్నారు అనిపించింది. ఈటీవీ విన్ నుంచి సాయి కృష్ణ, నితిన్ గారు చాలా సపోర్ట్ చేశారు. మా ఆదిత్య హాసన్ కు ప్రొడ్యూసర్ గా మంచి పేరు తెచ్చే చిత్రమవుతుంది. ఈ మూవీ కోసం సాయి మార్తండ్ తో పాటు మేమంతా ఎగ్జైటింగ్ కంటెంట్ తీసుకురావాలని బాగా ప్రయత్నించాం. శివానీ తో కలిసి నటించడం వల్ల నా కాన్ఫిడెంట్ పెరిగింది. నా ఫ్రెండ్ సింజిత్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. రాజా గాడికి సాంగ్ మీకు బాగా నచ్చుతుంది. అన్నారు.

ప్రొడ్యూసర్ ఆదిత్య హాసన్ మాట్లాడుతూ – ఈ వేదిక మీద అందరినీ చూస్తుంటే "90s మిడిల్ క్లాస్ బయోపిక్" గుర్తుస్తోంది. దాదాపు ఆ సిరీస్ కు పనిచేసిన వాళ్లే "లిటిల్ హార్ట్స్" టీమ్ లోనూ ఉన్నారు. ఇలాంటి మంచి స్క్రిప్ట్ సెలెక్ట్ చేసుకున్న మౌళి తనూజ్ ను అప్రిషియేట్ చేయాలి. ఈ మూవీ మేకింగ్ టైమ్ లో చూస్తే మా "90s మిడిల్ క్లాస్ బయోపిక్"లాగే అనిపించింది. నేను ఏదైనా చెప్పాలనుకున్నా వద్దనుకునేంత బాగా మా డైరెక్టర్ సాయి మార్తండ్ స్క్రిప్ట్ రాశాడు. తను ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్ చేయడంలో మంచి పేరు తెచ్చుకుంటాడని చెప్పగలను. ఫుటేజ్ చూస్తున్నప్పుడు ప్రొడ్యూసర్ గా చాలా సంతృప్తి పడ్డాను. నేనొక దర్శకుడిగా చేసే సినిమా కంటెంట్ కూడా నా ప్రొడ్యూసర్ ను అలా సంతృప్తి పరచాలని అనిపించింది. ఈ చిత్ర ట్యాగ్ లైన్ లాగే హార్ట్ టచింగ్ గా ఉంటుంది. ఫస్ట్ సీన్ నుంచి లాస్ట్ దాకా మీరు కథతో రిలేట్ అవుతారు. 2 గంటలు ఫుల్ ఎంటర్ టైన్ అవుతారు. ఈ సినిమా ప్రివ్యూను వంశీ గారు, బన్నీ వాస్ గారు చూస్తున్నప్పుడు ఏం రెస్పాన్స్ ఇస్తారో అని భయపడ్డా కానీ వాళ్లు సినిమా చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నారు. వాళ్లిద్దరికీ ఈ మూవీ థియేట్రికల్ గా పెద్ద సక్సెస్ అందిస్తుందని నమ్ముతున్నా. "లిటిల్ హార్ట్స్" సినిమా కోసం వర్క్ చేసిన మా కాస్ట్ అండ్ క్రూ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ – 2023 ఆగస్టు 7 మా "90s మిడిల్ క్లాస్ బయోపిక్" స్టార్ట్ చేశాం. ఆ సిరీస్ మాకు ఎంత పేరు తెచ్చిందో అందరికీ తెలుసు. ఇప్పుడు మళ్లీ అదే రోజున "లిటిల్ హార్ట్స్" సాంగ్ లాంచ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ మూవీని థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్న వంశీ, బన్నీవాస్ గారికి థ్యాంక్స్. మీరు టికెట్ కోసం పెట్టే ప్రతి రూపాయికి విలువైన వినోదాన్ని ఇచ్చే చిత్రమిది. ఈటీవీ విన్ లో మా మూవీస్ ఎలా ఆదరించారో థియేటర్స్ లోనూ అలాగే ఆదరి స్తారని కోరుకుంటున్నా. అన్నారు.

ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ – "లిటిల్ హార్ట్స్" సినిమాను మేము చూస్తున్నప్పుడు ఇది థియేట్రికల్ కంటెంట్ , థియేటర్స్ లో బ్లాస్ట్ అవుతుంది అనిపించింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756